RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 19 ఆగస్టు 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:67

## మత ప్రాదిపదికన రిజర్వేషన్లకు తావులేదు

## మత ప్రాదికన రిజర్వేషన్లు ఉంటే చూపాలి



కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బిసి రిజర్వేషన్లలో ముస్లింలను కలిపారని తొండి వాదన:సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఆగస్టు 18 : నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బిసి రిజర్వేషన్లలో ముస్లింలను కలిపారని తొండి వాదన చేస్తున్నారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమస్యలు పరిష్కరించే శక్తి ఉన్నా మోడీ, కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా రవీంద్రభారతిలో వేదికగా సిఎం మీడియాతో మాట్లాడుతూ.. మత ప్రాదిపదికన రిజర్వేషన్లకు తావులేదని రాజ్యాంగంలోనే ప్రొవిజన్ ఉందని, బిసి రిజర్వేషన్లలో మత ప్రాదికన రిజర్వేషన్లు ఉంటే చూపాలని సూచించారు. అబద్ధాలతో బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. గుజరాత్ లో ముస్లింలకు బిసి రిజర్వేషన్లను మోడీ తొలగించగలరా అని ప్రశ్నించారు. ముస్లిం వెనుకబడిన వర్గాలకు రాష్ట్రంలోనూ బిసి రిజర్వేషన్లు ఉన్నాయని అన్నారు. ముస్లిం ముసుగుతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్ కు లోకేష్ శుభాకాంక్షలు



న్యూఢిల్లీ: ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన సీపీ రాధాకృష్ణన్ ను రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ న్యూడిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైననందుకు టీడీపీ తరపున శు భాకాంక్షలు తెలిపారు. మహారాష్ట్రతో పాటు పలు రాష్ట్రాలకు గవర్నర్ గా పనిచేసిన అనుభవం రాబోయే రోజుల్లో దేశానికి సమర్ధవంతమైన సేవలు అందించడానికి ఉపకరిస్తుందని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరైన రాధాకృష్ణన్ తమలాంటి కొత్తతరానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు.

## చరిత్ర స్ఫూర్తి కట్టడాలుగా పాపన్న గౌడ్ కోట

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ఆగస్టు 18 బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్న గౌడ్ నిరూపించారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాపన్న గౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలన్నారు. ట్యాంక్ బండ్ సమీపంలో బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు ఆఫీస్ ఎదురుగా పాపన్న గౌడ్ విగ్రహానికి సిఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రవీంద్రభారతిలో మాట్లాడారు. పాపన్న గౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజులకు ఇచ్చాయని, గతంలో ఖిలాస్ పూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని విమర్శించారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామని, భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామని అన్నారు.మన జాతి పిత మహాత్మగాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరమని ప్రశంసించారు. శాంతితో యుద్ధాన్నిగెలవవచ్చు అని గాంధీ నిరూపించారని తెలియజేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణాలర్పించారని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియా గాంధీ పదవులు త్యాగం చేశారని పేర్కొన్నారు. మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించేందుకు గాంధీ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించిందని, ప్రపంచవ్యాప్తంగా భారత్ ను గుర్తించినట్లే%ా% గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారని కొనియాడారు. గాంధీ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శమని, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ఇచ్చారని అన్నారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం.**

**మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

వార్తా 2 లో

## కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

ఈ నెల 20న గచ్చిబౌలిలో ముఖ్యమంతి రేవంత్ రెడ్డి చేత శంకుస్థాపన

ఇప్పటివరకు 3 లక్షల స్లాట్ బుకింగ్‌లు

ప్రయోగాత్మకంగా ఆర్మూర్, కూసుమంచి ఎస్. ఆర్.వో కార్యాలయాల్లో ఈ- ఆధార్ సంతకం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ : రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్%-%రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు.

మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామన్నారు.

మిగతా 2లో

## కలెక్టర్ మేడం... ప్రమాద బ్రిడ్జిపై భద్రత ఎంత...?



RNI No. TELTEL/2005/16755

ప్రజాబలం

తెలుగు దినపత్రిక

05 Jul 2025 - Page 9

ఇంత నిర్లక్ష్యమా....

ప్రాణాలు పోయే వరకు ఎదురు చూస్తారా...?

కథనాలు వచ్చిన కదలిక లేదు... మొద్దు నిద్ర వీడండి సారు...

ప్రజాబలం ప్రత్యేక కథనం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18(ప్రజాబలం)సంగారెడ్డి** జిల్లా:సంగారెడ్డి/కలెక్టర్ మేడం జాగ్రత్తలు సరే... కాని భద్రత ఎంత అనే ప్రశ్న ప్రజల్లో మొదలైంది,రాష్ట్ర ప్రభుత్వం వర్షకాలం పైన ప్రత్యేక దృష్టి పెట్టింది,రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా అధికారులను అప్రమత్తం చేసింది,బాగారెడ్డి సింగూర్ ప్రాజెక్టు దిగువ భాగాన ఉన్న సింగూర్ సదాశివపేట కలిపే బ్రిడ్జి సైడ్ రైలింగ్ కూలిపోయి ప్రమాద స్థలంగా మారింది అని ప్రజాబలం దినపత్రికలో వార్త కథనాలు రావడంతో స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి వెళ్లగా అధికారులు కూలిపోయిన సైడ్ రైలింగ్ ను బాగుచేయాలని ఆదేశించిన,సైడ్ రైలింగ్ ను వైర్లతో కట్టి చేతులు దులుపుకున్నారు,అయితే ఆదివారం నాడు ఆరోగ్య శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ తో సహా జిల్లా అధికారులు సింగూర్ ప్రాజెక్టు ను సందర్శించిన ప్రమాద స్థలాన్ని మరిచిపోయారు,అధిక వర్షాల కారణంగా సింగూర్ ప్రాజెక్టు కు నీరు అధికంగా రావటంతో గేట్లు ఎత్తి నీరు వదులుతుండడంతో పర్యాటకుల తాకిడి పెరిగింది,సింగూర్ ప్రాజెక్టు ప్రమాదంతో పాటు బ్రిడ్జి ప్రమాదం కూడా కలెక్టర్ మేడం దృష్టిలో ఉంచుకొని ప్రమాదాన్ని నివారించాలని పర్యాటకులు చుట్టూరా గ్రామల ప్రజలు కోరుకుంటున్నారు.

## సింగూరు ప్రాజెక్టు పరిస్థితిని పరిశీలించిన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 18 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా: అందోల్ నియోజకవర్గంలోని పుల్కల్ మండల పరిధిలో గల, ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా,సింగూరు ప్రాజెక్టు పరిస్థితిని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ ఆదివారం పరిశీలించారు, డ్యామ్ సురక్షితపై ప్రత్యామ్నాయ మార్గాలను, మంత్రి,జిల్లాకలెక్టర్, ఎస్పీ, ఇరిగేషన్ (ఎస్ ఈ )పొచమల్లు, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారులతో, సమీక్ష నిర్వహించారు, ఎగువ ప్రాంతం నుండి వస్తున్న,31,968, క్యూసెక్కుల వరద దృష్ట్యా, సింగూరు ప్రాజెక్టు నుండి దిగువకు 43,634, క్యూసెక్కుల వరదను, ఐదు గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నట్లు, ఇరిగేషన్ అధికారులు, మంత్రికి వివరించారు, డ్యామ్ సేఫ్టీ కమిటీ సూచనల మేరకు, సింగూరు జలాశయం భద్రతను కాపాడే విధంగా, 520,5, వరకు నీటి నిల్వను, యావరేజ్ గా ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పారితోష్ పంకజ్,తో పాటు, ఇరిగేషన్, రెవెన్యూ, అధికారులు పాల్గొన్నారు....

## యూరియాను వెంటనే విడుదల చేయాలని ఎంపిల నిరసన









న్యూ డిల్లీ, తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 3.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు పార్లమెంట్ హౌస్ బైట తెలంగాణ రాష్ట్ర ఎంపీలు పోరిక బలరాం నాయక్ , మల్లు రవి ,చామల కిరణ్ కుమార్ రెడ్డి ,గడ్డం వంశీ కృష్ణ నిరసన తెలియచేసారు.

అనంతరం ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రైతులకు యూరియా కొరతపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది అని అన్నారు.స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే కేంద్రమంత్రి జేపీ నడ్డా ని కలిసి విన్నవించినా, యూరియా కొరతను తీర్చలేదని అన్నారు.

తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 3.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, రేపు పార్లమెంట్లో వాయిదా తీర్మానం ఇవ్వడంతో పాటు, మకర్ ద్వార్ వద్ద నిరసన తెలపనున్నాము అని తెలిపారు. రైతుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పోరాడుతుంది. రైతులకు పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు...

ప్రజాబలం

19 ఆగస్ట్ 2025 మంగళవారం

## అలాస్కా ఆశలు ముగిసినట్టే

అధికారంలోకి వచ్చిన 24 గంటల్లో యుద్ధాలన్నీ ఆపేస్తా.. అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ అమెరికన్లకు ఇచ్చిన హామీ ఇది. కానీ.. ఎన్నికల్లో గెలిచి 9 నెలలైంది. అధికారం చేపట్టి ఆరు నెలలు దాటింది. ఉక్రెయిన్?రష్యా యుద్ధం, ఇజ్రాయెల్?ఇరాన్, హమాస్ యుద్ధం కొనసాగింది. ఇటీవలే సీజ్‌ఫైర్ జరిగింది. ఇక ట్రంప్ అధికారంలోకి వచ్చాక భారత్, పాకిస్తాన్, థాయ్‌లాండ్?కంబోడియా యుద్ధాలు జరిగాయి. ముఖ్య విషయం ఏమిటంటే.. అమెరికా ఇరాన్‌పై దాడి చేసింది. ఈ క్రమంలో తనకు నోబెల్ శాంతి బహుమతి కావాలని మోజు పడుతున్న ట్రంప్.. ఎట్టకేలకు రష్యా?ఉక్రెయిన్ వార్ ఆపేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య అలాస్కాలో జరిగిన ఒక ముఖ్యమైన సమావేశం శుక్రవారం జరిగింది. అయితే ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి ఎటువంటి అధికారిక ఒప్పందం లేకుండానే ముగిసింది. రెండున్నర గంటలకు పైగా సాగిన ఈ చర్చలు, అనేక అంశాలపై దృష్టి సారించినప్పటికీ, శాంతి ఒప్పందం కుదరకపోవడం గమనార్హం. ఈ సమావేశం రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడంలో ఒక అడుగుగా భావించబడినప్పటికీ, పలు సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు.సమావేశం అనంతరం ట్రంప్ తన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సమావేశాన్ని ఫలప్రదమైనదిగా అభివర్ణించారు. అనేక అంశాలపై చర్చలు జరిగాయని, కొంత పురోగతి సాధించినప్పటికీ, కొన్ని కీలక సమస్యలు ఇంకా పరిష్కారం కావాల్సి ఉందని వెల్లడించారు. అధికారిక ఒప్పందం కుదరాలంటే, అన్ని విషయాలపై రాజీ సాధించి సంతకాలు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. త్వరలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ?క, యూరోపియన్ యూనియన్ నాయకులతో సంప్రదింపులు జరుపుతానని, అలాగే పుతిన్‌తో మరోసారి సమావేశమవుతానని ట్రంప్ పేర్కొన్నారు.పుతిన్ ఈ సమావేశాన్ని నిర్మాణాత్మకంగా అభివర్ణించారు, ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు తాను నిజాయతీగా ఉన్నానని వ్యక్తం చేశారు. ఈ భేటీ వివాదానికి ముగింపు పలకడానికి ఒక ప్రారంభ దశగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కానీ, ట్రంప్‌తో తన సంబంధాన్ని వ్యాపార లాంటిదిగా పేర్కొన్న పుతిన్, ట్రంప్ అధికారంలో ఉండి ఉంటే ఉక్రెయిన్ యుద్ధం జరిగి ఉండేది కాదని వ్యాఖ్యానించారు. అలాగే, రష్యా?అమెరికా సంబంధాలను మెరుగుపరచడంలో ట్రంప్ పాత్రను కొనియాడారు.అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య అలాస్కాలో అత్యంత కీలక సమావేశం జరిగింది.యుక్రెయిన్ యుద్ధంలో శాంతిని తీసుకొచ్చేందుకు దీన్నొక ముఖ్య ఘట్టంగా పరిగణించారు.కానీ, ఎలాంటి ఒప్పందం, కాల్పుల విరమణ ప్రకటన లేకుండా ఈ సమావేశం ముగిసింది.ఈసారి మాస్కోకు రావాలని మాత్రమే ఆహ్వానం అందింది.మూడు గంటల పాటు జరిగిన సమావేశంలో ఎన్నో ప్రశ్నలు తలెత్తాయి. వాటిల్లో కొన్నింటికే సమాధానాలు లభించాయి.మూడు సంవత్సరాలకు మించిన కాలం నుంచి ఉక్రెయిన్ తో రణం సాగిస్తూ.. ప్రపంచం మీద తన పట్టును నిరూపించుకుంటున్నారు.ఉక్రెయిన్ తో యుద్ధాన్ని నిలిపివేయడానికి ఇటీవల అలస్కా లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీ అయ్యారు. సాధారణంగా రెండు అగ్రరాజ్యాల అధిపతులు భేటీ అయితే ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తుంది. వీరిద్దరి భేటీని కూడా ప్రపంచ దేశాలు ఆసక్తిగానే చూసాయి.. అయితే గ్లోబల్ మీడియా వీరిద్దరి భేటీ మీద ఒక సంచలన కథనాన్ని ప్రసారం చేసింది.. ఎందుకంటే అలస్కాలో ట్రంప్ తో భేటీ అయింది పుతిన్ కాదని.. అతడి బాడీ డబుల్ అని సంచలన కథనాన్ని ప్రసారం చేసింది. చెవుల వెంట్రుకలు ఉన్నాయని.. చర్మం ముడతలుగా కాకుండా కాంతివంతంగా కనిపిస్తోందని.. నిటారుగా నడవకుండా.. కాస్త వంగి వెళ్తున్నారని.. అసలు పుతిన్ ఇలా ఉండాలని గ్లోబల్ మీడియా తన కథనంలో పేర్కొంది. గ్లోబల్ మీడియా తన ప్రసారం చేసిన కథనానికి బలమైన ఆధారాలు కూడా చూపించింది.సినిమాల్లో హీరోలు డూప్ ల సహాయంతో కొన్ని సన్నివేశాలలో నటిస్తుంటారు. రాజకీయ నాయకులకు కూడా డూప్ లు ఉంటారని? పుతిన్ నిరూపించారు. వాస్తవానికి పుట్టిన కొంతకాలంగా పార్కిన్ సన్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన కాళ్లు సరిగా పనిచేయడం లేదని.. చేతులు కూడా సహకరించడం లేదని వార్తలు వినిపిస్తున్నాయి. క్రమక్రమంగా ఆయన ఆరోగ్యం కూడా క్షీణిస్తోందని.. అధికారిక కార్యక్రమాలను, సమీక్షలను నిర్వహించలేక పోతున్నారని సమాచారం. కొన్ని సందర్భాలలో ఆయన శరీరం కూడా వణికి పోతున్నదని సోషల్ మీడియాలో కొన్ని వీడియోలు చక్కర్లు కొడుతున్నాయి.సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం ఉక్రెయిన్ లో పర్యటించారు. మారియా పోల్ నగరంలో కలియతిరి గారు. యుద్ధం మొదలైన సందర్భంగా మరియాపోల్ ఉక్రెయిన్ లో ఉండేది. తర్వాత దానిని రష్యా స్వాధీనం చేసుకుంది.

ఇది ఈ రెండు దేశాలకు సరిహద్దులో ఉంటుంది. అయితే నాడు ఆ నగరంలో పర్యటించినప్పుడు పుతిన్ స్వయంగా కారు నడిపారు. రష్యా చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. అయితే దీనిని రష్యా మీడియా గొప్పగా పేర్కొనగా.. ఇతర గ్లోబల్ మీడియా రంధ్ర అన్వేషణ చేసింది. పార్కిన్ సన్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి కారు ఎలా డ్రైవ్ చేస్తారని వాదించింది. కారు నడిపింది పుతిన్ కాదని.. అతని మాదిరిగా ఉన్న బాడీ డబుల్ అని అంతర్జాతీయ మీడియా వ్యాఖ్యానించింది. ఇప్పుడు అదే అంశాన్ని గ్లోబల్ మీడియా ప్రస్తావిస్తోంది. పుతిన్ ఆరోగ్యం బాగోలేదని.. అందువల్లే ట్రంప్ తో భేటీకి బాడీ డబుల్ ను పంపించారని గ్లోబల్ మీడియా ఆరోపిస్తోంది. మరి దీనిపై రష్యా ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.యుక్రెయిన్ యుద్ధం విషయంలో ఎలాంటి శాశ్వత పరిష్కారం లభించనప్పటికీ, రష్యా, అమెరికాల మధ్య సంబంధాలను ఈ సమావేశం మరింత దగ్గర చేసింది.ఇరు నేతలు కరచాలనం చేసుకున్న ఫోటోలు, నవ్వుతూ పలకరించుకోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.పుతిన్ కోసం అమెరికా సైనికులు రెడ్ కార్పెట్ పరుస్తున్న చిత్రాలు కూడా సోషల్ మీడియాలో కనిపించాయి.కాగా.. 2020 ఎన్నికల్లో తాను గెలిచి ఉంటే, యుక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమయ్యేది కాదని ట్రంప్ పదేపదే చెప్తున్న మాటలతో పుతిన్ కూడా ఏకీభవించారు.గొప్ప పురోగతి ఉందని ట్రంప్ చెబుతున్నప్పటికీ, అలాస్కా సమావేశం ఎలాంటి స్పష్టమైన ఫలితాలను ఇవ్వకుండానే ముగిసింది.వచ్చే సమావేశం రష్యాలో జరిగే అవకాశం ఉందని మాత్రం నేతలిద్దరూ సంకేతాలిచ్చారు.''బహుశా, త్వరలోనే మిమ్మల్ని మళ్లీ కలుసుకుంటాను'' అని ట్రంప్ అన్నారు. ఎలాంటి వాగ్దానం, రాజీ లేకుండా.. ''వచ్చేసారి మాస్కోలో'' అంటూ ఇంగ్లీష్‌లో జోక్ వేసేందుకు పుతిన్ చాలా సౌకర్యంగా ఫీలైనట్లు అనిపించింది.ట్రంప్ నవ్వుతూ.. ''ఓ.. దట్స్ ఇంట్రెస్టింగ్, దానికి నేను విమర్శలు ఎదుర్కొంటాను. కానీ, యెస్, ఇది జరుగుతుందని నేను భావిస్తున్నా'' అని చెప్పారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం.

ప్రజల కోసం సమాజం కోసం ఉమ్మడి హక్కుల కోసం పోరాడిన వారిని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.

మంత్రి దనసరి అనసూయ సీతక్క.






**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) ఆగస్టు 18** : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ప్రజల కోసం సమాజం కోసం ఉమ్మడి హక్కుల కోసం పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ లాంటి వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం జరుగుతుందని, చాలా సంతోషకరమని అన్నారు.

ప్రతి ఒక్కరూ మహనీయుల జీవిత చరిత్రను వారి త్యాగాలను గుర్తుంచుకోవాలని మర్చిపోతే మాత్రం మానవ మనుగడకు భవిష్యత్తు కష్టతరం అవుతుందని , " నాకోసం పనిచేస్తే నాలోనే ఉండిపోతావు - జనం కోసం పనిచేస్తే జనంలో ఉండిపోతావ్ "అని అన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ ప్రాంతంలోని ఖిలషాపూర్ అనే గ్రామంలో జన్మించారని పశువుల కాపరిగా ఉంటూ రాజుల సైన్యాలను వారి ఆగడాలను ఎదిరించి, అరికట్టి ఉమ్మడి హక్కుల కోసం పోరాడారని , అన్యాయాలను ఎదిరించిన ఆయన జీవిత చరిత్ర మనకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో గౌడ్ అన్నలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కరించడం కొరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించేటట్లు చూస్తానని పేర్కొన్నారు.

మహనీయుల విగ్రహాలను త్వరలో ఏర్పాటు చేయుటకు, బీసీ భవన్ ఏర్పాటు చర్యలు తీసుకుంటాం

ప్రభుత్వం బి.సి. రిజర్వేషన్ 42 శాతం అమలు కు కట్టుబడి ఉందని ,

బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలనీ ఈ సందర్భంగా మంత్రి కోరారు.

ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులకు కాటమయ్య 100 రక్షక కవచాలను మంత్రి అందచేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఎక్సైజ్ సి ఐ సుధీర్ కుమార్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఇంచార్జ్ సర్దార్ సింగ్, బి.సి. కులస్థులు,

బి.సి. సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప, లక్నవరంను అభివృద్ధి చేస్తాం.

ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి.

పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ.

మంత్రి ధనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) ఆగస్టు 18** : రామప్ప, లక్నవరంను అభివృద్ధి చేస్తూ, రాష్ట్రంలోనే ములుగు ప్రాంతాన్ని ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

సోమవారం ములుగు మండలం ఇంచెర్ల గ్రామములో 37 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఎకో ఎత్నిక్ విలేజ్, డెవలప్మెంట్ వర్క్స్ ఫౌండేషన్ స్టోన్ ను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,

అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నానని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక ప్రాంతాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యూనిస్కో గుర్తింపు పొందిన రామప్ప, లక్నవరం, మేడారం సమ్మక్క సారలమ్మ, బోగత జలపాతం, బ్లాక్ బెర్రీ, దట్టమైన అటవీ ప్రాంతాలలో పర్యాటకులను ఆకర్షించే విధంగా ఇప్పటికే పలు రకాల పనులను పూర్తి చేయడం జరిగిందని, మిగతా పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జాతీయ రహదారికి సమీపంలో చేతివృత్తుల వారు వారి వృత్తి పనులను చేసుకొని అమ్మ కానికి వీలుగా 37 కోట్ల రూపాయలతో పర్యాటక స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడంతో పాటు హ్యాపీ థియేటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రామప్పలో 13 కోట్ల రూపాయలతో ఐర్లాండ్ పనులను చేపట్టడం జరుగుతుందని, ములుగు జిల్లాలో పర్యటక హబ్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని అన్నారు. లక్నవరంలో మరో రెండు ఐలాండ్ పనులను చేపట్టడమే కాకుండా పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి అదనపు నిధులను తీసుకురావడం జరిగిందని అన్నారు. సంవత్సరం జనవరి మాసంలో జరగనున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని మేడారం ప్రాంతంలో భక్తుల సౌకర్యం కోసం శ్వాశత పనులు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్ల రూపాయలను కేటాయించిందని, వాటికి సంబంధించిన పనులను త్వరలోనే చేపట్టడం జరుగుతుందని అన్నారు.

మేడారం జాతరలోని జంపన్న వాగు పై భక్తులకు అనుకూలంగా ఐదు కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరుగుతుందని వివరించారు.

రాష్ట్రంలోనే ములుగు ప్రాంతాన్ని అభివృద్ధిలో పర్యాటక ప్రాంతంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి సీతక్క ములుగు ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్రం నుండి నిధులు తీసుకురావడమే కాకుండా కేంద్రం నుండి నిధులను తీసుకువచ్చి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో ములుగు జిల్లాలు పూర్తిస్థాయిలో పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ అధికారి శివాజీ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

మొదటి పేజీ తరువాయి

ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ భవనానికి ఈనెల 20వ తేదీన శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. శంకుస్దాపనకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం నాడు అధికారులతో మంత్రి గారు సమీక్షించారు. అబ్దుల్లాపూర్, పెద్ద అంబర్ పేట్, హయత్‌నగర్, వనస్థలిపురం నకు సంబంధించి కోహెడ్ లో, మహేశ్వరం, ఇబ్రహింపట్నం, శంషాబాద్‌కు సంబంధించి మహేశ్వరం మండలంలోని మంకాల్ లో, ఆర్వో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కీసర, శామీర్‌పేట్ కు సంబంధించి కండ్లకోయలో ఉప్పల్, నారపల్లి, కాప్రా, ఘట్‌కేసర్, మల్కాజ్‌గిరికి సంబంధించి బోడుప్పల్ లో బంజారాహిల్స్, ఎస్.ఆర్. నగర్, గొల్కొండకు సంబంధించి బంజారాహిల్స్‌లో, ఆజంపూరా, చార్మినార్, దూద్‌బౌలి సంబంధించి మలక్‌పేటలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మరో పదమూడు సబ్ రిజిస్టార్ కార్యాలయాల కోసం నాలుగు చోట్ల ఇంటిగ్రేటెడ్ భవనాల కోసం స్థలాలను గుర్తించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతుందన్నారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ 10వ తేదీ నుంచి దశల వారీగా జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల స్లాట్ బుకింగ్‌లు నమోదయ్యాయని తెలిపారు.

స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖను తమ ప్రభుత్వం ఒక ఆదాయ వనరుగా చూడడం లేదని, ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా ప్రజల సమయాన్ని ఎంతో ఆదాచేశామని , మరింత వేగవంతంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా ఈ- ఆధార్ విధానాన్ని తీసుకురాబోతున్నామని ఇప్పటికే ఈ విధానాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలవుతుందని త్వరలో అన్ని కార్యాలయాల్లో అమలు చేస్తామని వివరించారు.

# ప్రజా వేదికలో పాల్గొన్న దేవినేని

గుంటూరు మంగళగిరి తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కేంద్ర కార్యాలయంలో జరిగిన "ప్రజా వేదిక" కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమా పాల్గొన్నారు.

దేవినేని మాట్లాడుతూ కార్యక్రమ వివరాలుప్రజా వేదిక కార్యక్రమం టీడీపీ ప్రభుత్వం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపడానికి ఒక వేదికగా రూపొందించబడిందని అన్నారు.దేవినేని ఉమామహేశ్వరరావు, కుప్పం రాజశేఖర్ ఈ సందర్భంగా బాధితుల నుండి స్వయంగా దరఖాస్తులను స్వీకరించారునందిగామ నియోజకవర్గంలోని ఎత్తిపోతల పథకాల నిర్వహణ సంబంధిత సమస్యలపై రైతులు మాజీ మంత్రి దేవినేని ఉమాకు విజ్ఞప్తి చేయగా జలవనరుల శాఖ అధికారులతో ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# గోల్కొండ కోట లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం పెట్టాలి

## తెలంగాణ ప్రభుత్వానికి శివసేన డిమాండ్



హైదరాబాద్ ఆగష్టు 18 బహుజన చక్రవర్తి శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి కార్యక్రమాన్ని బడుగు బలహీన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబర్ పేట్ గౌడ సంఘం వద్ద నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి విచ్చేసిన శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ గంగపుత్ర మాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల కొరకు పోరాడి 33 కోటలను జయించిన బహుజన చక్రవర్తి గోల్కొండ కోట పైన కూడా జెండా ఎగరేసినాడన్నారు. మొఘలుల మతోన్మాద మదాన్ని మట్టికరిపించిన మహావీరుడు..తెలంగాణ ప్రజలపై ఔరంగజేబు అరాచక పాలనను అంతమొందించిన పరాక్రమవంతుడు..గొల్లకొండ పై తెలంగాణ పౌరుషాన్ని పొగరుగా ఎగురవేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా శతకోటి వందనాలు.అలాంటి మహనీయుని 100 అడుగుల విగ్రహాన్ని గోల్కొండ కోటలో ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఇందులో పాల్గొన్నవారు బడుగు బలహీన వర్గాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎరుకల మహేందర్ గౌడ్. ఓంకార్ గౌడ్. శ్రీహరి గౌడ్. భాస్కర్ రెడ్డి. నర్సింగ్ ముదిరాజ్. రామకృష్ణ. రమేష్. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు






**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి**: సోమవారంనాడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 375 వ జయంతి సందర్భంగా గాంధీభవన్లో టీఎంసీ అధ్యక్షురాలు శ్రీమతి మొగిలి సునీతా రావు మరియు టి ఎం సి పరిశీలకురాలు కమలాక్షి రాజన్ గారితో కలిసి పాపన్న చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంబుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్.

# కార్యకర్తలకు లోకేశ్ కిక్..

కాకినాడ, ఆగస్టు 18, తెలుగుదేశం పార్టీని మూడు రకాలుగా చూడాలి. ఒకటి ఎన్టీ రామారావు హయాంలో.. పార్టీ ఆవిర్భావం నుంచి 1995 వరకూ ఎన్టీఆర్ మాట వేదంగా ఉండేది. పార్టీ క్యాడర్ కు ఆయన మాటలు పూర్తి స్థాయిలో మత్తు నిచ్చేవి. ఆయన డైలాగులతో, హావభావాలతోనే ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి పార్టీ పెట్టి ఎనిమిది నెలల్లో అధికారంలోకి తెచ్చిన చరిత్రను గడించారు. అయితే తర్వాత ఆయన శకం పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 1995 నుంచి వచ్చారు. చంద్రబాబు నాయుడు ఆచితూచి వ్యవహరించేవారు. అధికారంలో ఉన్నప్పుడు క్యాడర్ మనసులో ఉన్నది గుర్తించలేకపోయేవారని, అధికారంలో లేనప్పుడు మాత్రం ఆయనకు కార్యకర్తలు గుర్తుకు వచ్చేవారని ఇప్పటికీ పార్టీలో నేతలు అంటుంటారు. 1995 నుంచి 2024 వరకూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పార్టీ అధినేతగా ఆయన నాలుగు సార్లు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చారు. చంద్రబాబు నాయుడు స్వయం శక్తితో ఎదిగిన నేత. తన వ్యూహాలు, రాజకీయ ఎత్తుగడలతో ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని ఇప్పటి వరకూ లాక్కుని వచ్చారంటే ఆయన శ్రమ ఫలితమే. నందమూరి వారసులకు పార్టీ చిక్కి ఉంటే ఏమయి పోయి ఉండేదో తెలియదు కానీ, చంద్రబాబు చేతిలో పార్టీ మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్థిల్లిందని అనేవారు ఇప్పటికీ సీనియర్ నేతలున్నారు. ప్రతి ఎన్నికకు తన వ్యూహాన్ని మారుస్తూ.. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన నేత చంద్రబాబు నాయుడు అని వేరే చెప్పాల్సిన పనిలేదు. కానీ ఆయన సాఫ్ట్ కార్నర్ సీనియర్ నేతలకు నచ్చుతుందేమో కానీ యువనేతలకు, క్యాడర్ కు నచ్చదుఇక పార్టీ అధినేతగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రిగా ఆయన కొనసాగుతున్నప్పటికీ ప్రస్తుతం మాత్రం పార్టీలో, ప్రభుత్వంలో లోకేశ్ మాట చెల్లుబాటు అవుతుంది. యువగళం పాదయాత్రతో కార్యకర్తల మనోభావాలను తెలుసుకున్న చినబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు పరుస్తున్నారు. ముఖ్యంగా రెడ్ బుక్ నుంచి నిన్న మొన్నటి పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నిక వరకూ లోకేశ్ ఆదేశాలే పార్టీకి హైప్ తెచ్చాయని చెప్పాలి. గత ప్రభుత్వంలో తాము అనుభవించిన ఆవేదనను చినబాబు తీర్చేస్తున్నారని క్యాడర్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాడు అధికారంలో ఉన్నప్పుడు తమపై చెలరేగిన నేతలను అరెస్ట్ చేయించడంలో చినబాబు ఆదేశాల వల్లనే జరిగిందని బలంగా క్యాడర్ నమ్ముతుంది. అందుకు తగ్గట్లుగానే లోకేశ్ కూడా ఎక్కడకు వెళ్లినా క్యాడర్ తో మమేకమవుతున్నారు. గత ప్రభుత్వంలో తమ పార్టీ నేతలకు, క్యాడర్ కు అన్యాయం చేసిన వారిని వదలడం లేదు. వారు అధికారులు కావచ్చు. ప్రజాప్రతినిధులు కావచ్చు. కత్తికి .. కత్తి.. కేసుకు.. కేసు అన్న రీతిలో ఆయన బదులివ్వడం పసుపు పార్టీ క్యాడర్ లో మంచి హుషారును ఇస్తుంది. అంతేకాదు ఫుల్లు కిక్కుకూడా ఇస్తుంది. అందుకే చినబాబు లోకేశ్ క్యాడర్ గురించి చేసే ఏ ఆలోచనలోనూ వెనుకంజ వేయడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా బిజీగా గడుపుతున్నప్పటికీ పార్టీ బాగోగులను, క్యాడర్ సంక్షేమాన్ని మాత్రం లోకేశ్ పట్టించుకుంటున్నారని సోషల్ మీడియాలో కూడా పెద్దయెత్తున ఆయనను ప్రశంసిస్తూ పోస్టింగ్ లు కనిపిస్తున్నాయి. మొత్తం మీద నారా లోకేశ్ ప్రత్యర్థులను తొక్కి నార తీస్తున్నాడన్న సంతోషం మాత్రం తెలుగు తమ్ముళ్లలో ఉంది.

# రెండు గ్రూపులు, మూడు కొట్లాటలు

అనంతపురం ఆగస్టు 18,తెలుగుదేశం పార్టీ నేతల మధ్య విభేదాలు రచ్చకెక్కుతున్నాయి. వీధుల్లోకి ఎక్కి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే స్థాయికి వచ్చారు. రెండు గ్రూపులు, మూడు కొట్లాటలుగా మారి అనంతపురం అర్బన్ టీడీపీలో నేతలు డైరెక్ట్ ఫైట్ కు దిగారు. ప్రస్తుత ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి వర్గాల మధ్య బాహాబాహీ జరుగుతుంది. గతంలో కొన్ని విషయాల్లో వివాదాలు తలెత్తినా అధినాయకత్వం జోక్యంతో రాజీ కుదిరినట్లే కుదరి మళ్లీ ముదిరింది. ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే వర్గాల మధ్య మాత్రం గ్యాప్ ఇక ఎవరూ పూడ్చలేనంత లోతుకు వెళ్లిపోయిందని స్థానిక టీడీపీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో అనంతపురం అర్బన్ లో టీడీపీ వివాదానికి ఇప్పట్లో చెక్ పడే అవకాశం కనిపించడం లేదు. 2024 ఎన్నికల్లో తనకు అనంతపురం అర్బన్ సీటు దక్కుతుందని ప్రభాకర్ చౌదరి గట్టిగా భావించారు. పార్టీకి విధేయతగా ఉన్న తనను కాదని మరొకరికి సీటు దక్కే అవకాశం లేదని ఆయన భావించారు. జనసేన నుంచి తనకు థ్రెట్ ఉంటుందని ఆయన అంచనా వేశారు కానీ, సొంత పార్టీ నేతల నుంచే తన సీటు కిందకు నీరు చేరుతుందని ఎన్నికల అభ్యర్థుల ప్రకటన వరకూ ఆయన ఊహించి ఉండకపోవచ్చు. ఊహించని రీతిలో రాప్తాడుకు చెందిన దగ్గుబాటి ప్రసాద్ కు అనంతపురం అర్బన్ టీడీపీ టిక్కెట్ లభించింది. అయితే అధినాయకత్వం ఆదేశం మేరకు లోపల అసంతృప్తి ఉన్నప్పటికీ ప్రభాకర్ చౌదరి ప్రసాద్ గెలుపునకు తన వంతు ప్రయత్నం చేశారు. అయితే ఎన్నికల ఫలితాల తర్వాత నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గుబాటి ప్రసాద్ మాజీ ఎమ్మెల్యే వర్గాన్ని దూరంగా పెట్టడం ప్రారంభించారు. తన వర్గాన్ని ప్రోత్సహిస్తూ అన్ని విషయాల్లో వారికి అండగా ఉంటున్నారు. ఇసుక, మద్యం వంటి కాంట్రాక్టుల్లోనూ ప్రభాకర్ చౌదరి వర్గానికి అన్యాయం జరిగిందని అంటున్నారు. దీంతో రెండు వర్గాలు గత పదమూడు నెలల నుంచి పోరు జరుగుతూనే ఉంది. పోలీసుల వద్దకు కూడా కిడ్నాప్ పంచాయతీ చేరింది. కానీ అధినాయకత్వం జోక్యంతో తాత్కాలికంగా సద్దుమణిగింది. ఇరువురి నేతల మధ్య ఆధిపత్య పోరు అర్బన్ పార్టీ రెండుగా చీలిపోయిందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. కొట్టుకోవడం ఒక్కటే తప్పించి సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. ఇంకా ఎక్కడెక్కడున్నారో? జూనియర్ ఎన్టీఆర్ మూవీపైన... ఇక ఇటీవల స్థల వివాదంలో కూడా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. గత వారం రోజుల నుంచి సోషల్ మీడియాలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల వర్గాల మధ్య డైలాగ్ వార్ నడుస్తుంది. అయితే తాజాగా జూనియర్ ఎన్టీఆర్ సినిమా కూడా దీనికి తోడయింది. వార్ 2 సినిమా విడుదలయిన సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. జూనియర్ ఎన్టీఆర్ ను దూషిస్తూ టీడీపీ యువత కు చెందిన నేత ధనుంజయ్ నాయుడితో మాట్లాడిన తీరును ప్రభాకర్ చౌదరి వర్గీయులు వైరల్ చేశారు. ఇది ప్రత్యర్థుల పనేనంటూ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చెబుతున్నారు. మరొకవైపు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. మొత్తం మీద తమ్ముళ్ల జోరుతో అనంత పోరు పార్టీకి తలనొప్పిగా మారింది.

# ఉత్తరాంధ్ర నేతలు మౌనమే సమాధానం

కాకినాడ ఆగస్టు 18, వైసీపీ మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత ప్రజల్లోకి వెళ్లాలన్న స్పృహ నేతలకు కొరవడిందనే చెప్పాలి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర నేతలు అస్సలు పార్టీ ఒకటి ఉన్నట్లు వారు గమనిస్తున్నట్లు లేదు. బయటకు రావడం లేదు. ఐదేళ్లు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పెత్తనంతో పాటు ఆధిపత్యం వహించిన నేతలు ఇప్పుడు కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఇందులో మంత్రి పదవులు వెలగబెట్టిన వారు సయితం కనిపించకుండా పోయారు. వారు లేరు.. వీరు లేరు. ఉత్తరాంధ్ర నేతలంతా ఒక తాటిపైన నడుస్తున్నట్లు కనపడుతుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీ ఇచ్చిన పలు ఆందోళన కార్యక్రమాలకు కూడా వీరు దూరంగా ఉండటం చర్చనీయాంశమైంది. ఉత్తరాంధ్ర వైసీపీలో సీనియర్ నేతలకు కొదవలేదు. మాటలు మాట్లాడే లీడర్లకు కూడా కొరత లేదు. ఎందుకంటే తమ్మినేని సీతారాం, ధర్మాన ప్రసాద్, ధర్మాన కృష్ణదాస్, పాముల పుష్ప శ్రీవాణి వంటి నేతలు ఉత్తరాంధ్రలో ఉన్నారు. ఇందులో తమ్మినేని సీతారాం శాసనసభ స్పీకర్ గా వ్యవహరించారు. మిగిలిన ధర్మాన ప్రసాద్, ధర్మాన కృష్ణదాస్, పాముల పుష్ప శ్రీవాణి మంత్రులుగా వ్యవహరించారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి పద్నాలుగు నెలలు గడుస్తున్నా ఈ నేతలు మాత్రం బయటకు రావడం లేదు. ఇందులో పాముల పుష్ప శ్రీవాణి అప్పుడో ఇప్పుడో కనిపించి వెళుతున్నారు తప్పించి యాక్టివ్ గా మాత్రం లేరు. మిగిలిన నేతలు మాత్రం అస్సలు సీన్ పైకి రావడమే మానేశారు. ఉత్తరాంధ్రకు చెందిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీ గా ఉండటంతో పాటు శాసనమండలిలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉండటంతో ఆయన గొంతు ఒక్కటే వినిపిస్తుంది. బొత్స పాపం.. రోజూ మీడియాతో మాట్లాడుతున్నప్పటికీ ఆయన అధికార పార్టీపై చేస్తున్న ఆరోపణలు, విమర్శలు పెద్దగా జనంలోకి వెళ్లడం లేదు. మరో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా కొంత యాక్టివ్ గానే కనిపిస్తున్నారు. అంతే తప్పించి సీనియర్ నేతలు మాత్రం మొహం చాటేసినట్లే కనిపిస్తుంది. ధర్మాన వంటి వారు విమర్శలకు దిగితే క్షేత్రస్థాయిలోకి వెళ్లే అవకాశమున్న ఆ ఛాన్స్ ప్రసాదరావు ఇవ్వడం లేదు. ఇప్పుడే జనంలోకి వచ్చి ప్రయోజనం ఏముందని భావించారో? అనవసరంగా వివాదంలో చిక్కుకుని కేసుల్లో ఇరుక్కోవడం ఎందుకనో? కానీ ఉత్తరాంధ్ర నేతలు మాత్రం పెద్దగా యాక్టివ్ గా లేకపోవడం పార్టీలో చర్చనీయాంశమైంది

# స్థలంలో ఇళ్లు కట్టకపోతే తిరిగి ఇచ్చేయండి

## గృహ నిర్మాణ సంస్థ నోటీసులు జారీ

నెల్లూరు ఆగస్టు 18, ఏపీలో వారందరికీ బ్యాడ్ న్యూస్.. డబ్బులు వెనక్కి ఇచ్చేయాలని ఏపీ గృహ నిర్మాణ సంస్థ నోటీసులు జారీ చేస్తోంది. ఇంటి పట్టాలు పొందిన తర్వాత అందులో ఇంటి నిర్మాణాలు ప్రారంభించాల్సి ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వం లబ్ధిదారులకు అడ్వాన్సులు కూడా అందించింది.

అయితే అడ్వాన్స్ పొందిన తర్వాత కూడా కొంతమంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు ప్రారంభించలేదు. ఈ నేపథ్యంలో అలాంటి వారికి ఏపీ గృహ నిర్మాణ సంస్థ నోటీసులు జారీ చేస్తోంది. ఇంటి పనులు ప్రారంభించాలని.. కుదరకపోతే డబ్బులు వెనక్కి ఇచ్చేయాలని నోటీసులు ఇస్తోంది.ఏపీలో ఇంటి నిర్మాణాల కోసం ఇళ్ల పట్టాలు పొంది.. ఆ తర్వాత ప్రభుత్వం నుంచి అడ్వాన్సులు పొందిన లబ్ధిదారులకు అధికారులు షాక్ ఇస్తున్నారు. వీలైతే ఇంటి నిర్మాణం చేపట్టాలని.. లేకపోతే ప్రభుత్వం అందించిన అడ్వాన్స్ నగదు తిరిగి చెల్లించాలని గృహ నిర్మాణ సంస్థ అధికారులు నోటీసులు ఇస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో పేదలకు ఇంటి నిర్మాణం కోసం పట్టాలు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన స్థలాలలో వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం ప్రజలకు ఒక్కో ఇంటికి రూ.10 వేలు నుంచి రూ.20 వేలు వరకూ అడ్వాన్స్ రూపంలో అందించారు. అయితే ప్రభుత్వం పట్టాలు అందించినచోట కొంతమంది ఇంటి నిర్మాణాలు చేపట్టలేదు. స్థలం నచ్చకో లేదా ప్రభుత్వ సాయం తక్కువగా ఉందనే కారణంతోనో తెలియదు కానీ.. కొన్నిచోట్ల ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టలేదు.మరోవైపు ప్రస్తుత ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం ఎస్సీ, బీసీ సామాజికవర్గాల లబ్ధిదారులకు అదనపు సాయం రూపంలో రూ.50 వేలు చెల్లిస్తోంది. అలాగే ఎస్టీ సామాజికవర్గాల వారికి రూ.75 వేలు చొప్పున అందిస్తున్నారు. ఈ సాయం పొందిన తర్వాత కొంతమంది ఇంటి నిర్మాణాలు ప్రారంభించగా.. మరికొందరు మాత్రం ఎలాంటి నిర్మాణాలు చేపట్టడం లేదు. ఈ నేపథ్యంలో అలాంటి వారిలో కదలిక తెచ్చేందుకు.. అలాంటి వారికి ఏపీ గృహ నిర్మాణ సంస్థ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించాలని.. అలా వీలు కాకపోతే ప్రభుత్వం అందించిన అడ్వాన్స్ తిరిగి చెల్లించాలని నోటీసులు ఇస్తున్న పరిస్థితి.వైసీపీ ప్రభుత్వం హయాంలో ఇంటి నిర్మాణాలు ప్రారంభించి.. ఆ తర్వాత వాటిని నిలిపివేసిన కుటుంబాలకు.. తిరిగి ఇల్లు కట్టుకునేందుకు ఏపీ ప్రభుత్వం అడ్వాన్సులు అందించింది. కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అలాంటి వారికి అడ్వాన్సులు అందించారు. అయినప్పటికీ కొంతమంది పనులు ప్రారంభించకపోవటంతో ఏపీ గృహ నిర్మాణ సంస్థ అధికారులు ఈ చర్యలు తీసుకుంటున్నారు.

పేదలకు పక్కా ఇళ్లు ఉండాలనేది ప్రభుత్వం ఉద్దేశమన్న గృహ నిర్మాణ సంస్థ అధికారులు.. అడ్వాన్సులు తీసుకున్న తర్వాత కూడా ఇంటి నిర్మాణాలు చేపట్టని వారికి నోటీసులు ఇస్తున్నామన్నారు. నోటీసులు అందజేసి పనులు చేపట్టాలని సూచిస్తున్నట్లు గృహ నిర్మాణ సంస్థ అధికారులు చెప్తున్నారు.

ఒక వేళ.. అప్పటికీ ఇంటి నిర్మాణానికి ముందుకు రాకపోతే అలాంటి వారి నుంచి అడ్వాన్స్ నగదు రికవరీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు

# మరో ఎమ్మెల్యే రాసలీలలు...

శ్రీకాకుళం, ఆగస్టు 18, అనేక ఇబ్బందులు ఎదుర్కొని.. అనేక కష్టాలను తట్టుకొని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి సొంత పార్టీ ఎమ్మెల్యేలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆ మధ్య సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గల్లా మాధవి, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వంటి వారి ఉదంతాలు మర్చిపోకముందే.. మరో ఎమ్మెల్యే పై వైసీపీ బాంబు పేల్చింది. ఇదీ ఎమ్మెల్యే గారి అసలు రూపం అంటూ సంచలన విషయాలను సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి తీసుకువచ్చింది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆముదాలవలస నియోజకవర్గంలో టిడిపి నుంచి పోటీ చేసిన కూన రవికుమార్ విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.. అయితే ఇటీవల కాలంలో ఆ నియోజకవర్గంలో ముఖ్యంగా కేజీబీవీ పాఠశాలలో పనిచేసే వారికి తరచుగా బదిలీలు అవుతున్నాయి. అందులో మహిళలు అధికంగా ఉండడం విశేషం. అయితే దీని వెనుక అసలు కారణం ఇదీ అని ఫ్యాన్ పార్టీ సోషల్ మీడియా విభాగం ఒక సంచలన విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది. కూన రవికుమార్ అర్ధరాత్రి పూట మహిళలకు కాల్ చేస్తున్నారట. కాన్ఫరెన్స్ పెట్టిస్తున్నారట. ఈ వ్యవహారం మొత్తాన్ని టిడిపి కార్యాలయంలో పనిచేస్తున్న ఎమ్మెల్యే అనుచరుడు, కంప్యూటర్ ఆపరేటర్ దీనా పర్యవేక్షిస్తున్నారట.. రాత్రి అయితే చాలు ఎమ్మెల్యే కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులకు కాల్స్ చేసి వేధింపులకు గురి చేస్తున్నారట. మాట తినకపోతే బదిలీ చేస్తా నంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారట..కూన రవికుమార్ కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులను లైంగికంగా వేధిస్తున్నారని వైసిపి ఆరోపిస్తోంది.. కేజీబీవీ ప్రిన్సిపల్ కు అర్ధరాత్రి పూట ఫోన్ చేసి ఇబ్బంది పెడుతున్నారట. పక్కలోకి వస్తావా.. బదిలీ చేయించాలా అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వైసీపీ సోషల్ మీడియా విభాగం ప్రచారం చేస్తోంది. మరోవైపు టిడిపి సోషల్ మీడియా విభాగం కూడా అలర్ట్ అయిపోయింది. వైసిపి చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొడుతోంది. గతంలో మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గోరంట్ల మాధవ్, ఇంకా కొంతమంది ప్రజాప్రతినిధులు చేసిన వ్యవహారాలు మర్చిపోయారా.. మీ హయాంలో జరిగింది కాబట్టి.. ఇప్పటి కూటమి ప్రభుత్వంలో కూడా జరుగుతుందని అనుకుంటున్నారా.. అంటూ కౌంటర్ ఇస్తోంది. మొత్తానికి అటు వైసిపి.. ఇటు టిడిపి సోషల్ మీడియా విభాగాల పోటాపోటీ యుద్ధం వల్ల ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఒక్కసారిగా వార్తల్లో వ్యక్తయిపోయారు.

# డిజిటల్ విద్యాభోధనకు ఆర్థిక సాయం

గుంటూరు ఆగస్టు 18 భిన్న ప్రతిభావంతులు, దివ్యాంగుల కోసం ఏపీ సమగ్ర శిక్షా అభియాన్ కీలక చర్యలు తీసుకుంటోంది. విభిన్న ప్రతిభావంతులకు డిజిటల్ విద్యా బోధనతో పాటుగా వారికి ఆర్థికంగా చేయూత అందిస్తున్నారు. సర్వే ద్వారా విభిన్న ప్రతిభావంతులను గుర్తించి స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చుతున్నారు. అనంతరం స్కూలుకు వచ్చేందుకు రవాణా భత్యం చెల్లిస్తున్నారు. సహాయకులను ఏర్పాటు చేసుకుంటే సహాయకులకు కూడా భత్యం చెల్లిస్తున్నారు.దివ్యాంగులు, విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతూ ఉంటాయి. వారి సాధికారత కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుంటాయి.

ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతుల కోసం ఏపీ సమగ్ర శిక్షా అభియాన్ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. వారికి చదువు నేర్పడంతో పాటు భవిష్యత్తుకు బాటలు వేసేలా కీలక చర్యలు తీసుకుంటోంది. విభిన్న ప్రతిభావంతులను సాధారణ పాఠశాలల్లో చేర్పించడంతో పాటుగా.. వారికి ట్యాబ్‌ల ద్వారా బోధన అందిస్తున్నారు. ఈ ట్యాబ్‌లో 33 రకాల యాప్‌ల సాయంతో డిజిటల్ విద్యా బోధన చేస్తోంది. అలాగే ఆటిజంతో బాధపడుతున్న చిన్నారుల కోసం దేశంలో తొలిసారిగా ఏపీలోని పట్టణాల్లో 125 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు.మరోవైపు విభిన్న ప్రతిభావంతులను గుర్తించేందుకు సర్వే చేస్తున్నారు. సర్వేలో గుర్తించిన అనంతరం వారిని సమీపంలోని గవర్నమెంట్ స్కూళ్లల్లో నమోదు చేస్తున్నారు. అలాగే ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీలను భవిత కేంద్రాల ద్వారా అందిస్తున్నారు.

ప్రత్యేకంగా ట్రైనింగ్ తీసుకున్న ఉపాధ్యాయులతో వారికి విద్యాబోధన చేయిస్తున్నారు. ఇక స్కూలుకు కూడా రాలేని చిన్నారుల కోసం ప్రతి శనివారం ఇంటి వద్దనే బోధన చేస్తున్నారు. అలాగే దివ్యాంగులైన విద్యార్థులకు రవాణా భత్యం కింద నెలకు రూ.600 అందిస్తోంది ప్రభుత్వం. బాలికలైతే మరో 200 రూపాయలు అదనంగా రవాణా భత్యం చెల్లిస్తున్నారు. సొంతంగా స్కూలుకు రాలేని దివ్యాంగ విద్యార్థులు సహాయకులను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించేందుకు సహాయకుల భత్యం కూడా అందిస్తున్నారు. అలాంటి వారికి నెలకు రూ.600 చొప్పున చెల్లిస్తున్నారు.మరోవైపు విభిన్న ప్రతిభావంతులు , ప్రత్యేక అవసరాలు గల పిల్లల చదువును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని సమగ్ర శిక్షా అభియాన్ అధికారులు చెప్తున్నారు. పాఠశాలల్లో వీరి ప్రవేశాలు పెంచేందుకు, ఆర్థిక చేయూత కూడా అందిస్తున్నట్లు చెప్తున్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడిస్తున్నారు. సాధారణ పిల్లలతో పోల్చితే వీరు ఎందులోనూ తీసిపోరంటున్న అధికారులు.. ఆ నమ్మకం వారిలో కలిగించి, వారి సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్తున్నారు.

# పెరిగిన రిజిస్ట్రేషన్ల ఆదాయం

విజయవాడ ఆగస్టు 18, ఏపీలో రియల్ ఎస్టేట్‌కు మంచి రోజులు వస్తున్నాయి. గత కొన్నేళ్లుగా స్తబ్దుగా ఉన్న రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా పుంజుకుంటోందని రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి. గతేడాది మొదటి త్రైమాసికంతో పోలిస్తే.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో పెరిగిన స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ఆదాయం.. రియల్ ఎస్టేట్ పుంజుకుంటోందని చెప్పడానికి సంకేతంగా చెప్తున్నారు. అమరావతితో పాటుగా ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులు చేపడుతున్న ప్రాంతాల్లోనూ భూలావాదేవీలు పెరుగుతున్నాయని.. భూముల ధరలు పెరుగుతున్నాయని చెప్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా పుంజుకుంటోంది. కొన్నేళ్లుగా ఏపీలో స్తబ్దుగా ఉన్న రియల్ ఎస్టేట్ రంగం కార్యకలాపాలు క్రమంగా పెరుగుతున్నాయని నిపుణులు చెప్తున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు కొనుగోలుదారులు ఆసక్తి చూపిస్తున్నారని.. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా భూ లావాదేవీలు పెరిగాయని చెప్తున్నారు. అలాగే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం పెరగటం కూడా ఏపీలో రియల్ ఎస్టేట్ పుంజుకుంటోందనడానికి సంకేతాలని వెల్లడిస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంతో పోలిస్తే.. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఏపీలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం 46 శాతం పెరిగిందని లెక్కలు చెప్తున్నాయి. ఇక వృద్ధి రేటు కూడా 39 శాతంగా ఉందని.. రియల్ ఎస్టేట్ రంగం రికవరీ చెందిందనడానికి ఇదో సంకేతమని మార్కెట్ నిపుణులు చెప్తున్నారు.అమరావతిలో సుమారుగా 50 వేల కోట్ల విలువైన పనులు మొదలు కావటంతో అమరావతి నిర్మాణంపై ఇన్వెస్టర్లలో నమ్మకం పెరిగిందని తెలుస్తోంది. దీంతో అప్పటి వరకూ వేచి చూసే ధోరణిలో ఉన్న పెట్టుబడిదారులు.. రాజధానిపై ఆసక్తి చూపటం మొదలుపెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం డేటాను విశ్లేషిస్తే..కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాలలో భూలావాదేవీలు అధికంగా జరిగాయి. అలాగే ఆదాయం కూడా ఈ ప్రాంతాల నుంచి ఎక్కువగా సమకూరింది. దీంతో ఏపీలో రియల్ ఎస్టేట్ రంగాన్ని అమరావతి నడిపిస్తోందనే విశ్లేషణలు వస్తున్నాయి. దీంతో అమరావతితో పాటుగా.. ఆ చుట్టుపక్కల ప్రాంతాలలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి.మరోవైపు 2024 ఎన్నికల ఫలితాల తర్వాత అమరావతిలో భూముల ధరలు అమాంతం పెరిగాయని రియల్టర్లు చెప్తున్నారు. రేట్లు పెరగటంతో లావాదేవీలు తగ్గిపోయాయని వివరిస్తున్నారు. అయితే అమరావతిలో భూముల ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ.. డెవలపర్లు, ఇన్వెస్టర్లు.. అందుబాటులో రేట్లు ఉండి, భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉండే ప్రాంతాలను అన్వేషిస్తున్నారని చెప్తున్నారు. అమరావతి మాత్రమే కాకుండా గుంటూరు, నెల్లూరు, తిరుపతి, విశాఖపట్నం, కర్నూలు వంటి ప్రాంతాలలోనూ భూలావాదేవీలు పెరిగినట్లు చెప్తున్నారు.ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులు ప్రకటించిన ప్రాంతాల్లోనూ భూములకు డిమాండ్ పెరిగిందని రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి. అలాంటి గ్రామీణ ప్రాంతాలు అయినప్పటికీ కొనుగోలుదారులు ముందుకు వస్తున్నారని వెల్లడిస్తున్నాయి. మరోవైపు లేఅవుట్లు, భవనాలకు సంబంధించిన అనుమతుల విషయంలో ప్రభుత్వం నిబంధనలను సడలించడం కూడా రియల్ ఎస్టేట్ రంగానికి ఊతమిస్తోందని కొంతమంది రియల్టర్లు చెప్తున్నారు. ఇక నాలా కన్వర్షన్ ఫీజులను రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే లావాదేవీలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# చెక్ పోస్ట్ ను ఢీకొన్న లారీ



మర్రిపాడు నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై జిల్లా సరిహద్దు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. సరిహద్దు వద్ద ఉన్న చెక్ పోస్ట్ పాయింట్ ను లారీ బలంగా ఢీకొనడంతో చెక్ పోస్టు పూర్తిగా నేలమట్టం అయింది. ఈ ప్రమాదంలో లారీలో ఉన్న డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. నంద్యాల నుంచి తడ కు వెళ్తూ జిల్లా సరిహద్దు వద్ద ప్రమాదం జరిగింది.

## మునిసిపల్ కమిషనర్లను అప్రమత్తం చేసిన మంత్రి నారాయణ





అమరావతి భారీ వర్షాలతో మున్సిపల్ కమిషనర్లను మంత్రి నారాయణ అప్రమత్తం చేసారు. వర్షాలతో జనజీవనానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి. లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలి. రోడ్లపై నీరు నిలవకుండా అవసరమైన యంత్రాలు ఏర్పాటు చేసి బయటకు తరలించాలి. విజయవాడలో కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు సిబ్బందికి తగిన ఆదేశాలు ఇవ్వాలి.

# బీజాపూర్ లో మావోయిస్టుల బాంబు పేలుడు.. జవాన్ మృతి



బీజాపూర్ లో మావోయిస్టుల బాంబు పేలుడు.. జవాన్ మృతిఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ ప్రాంతంలో నక్సలైట్లు అమర్చిన ఐఈడీ పేలుడులో ఒక జవాన్ ప్రాణాలు కోల్పోయాడు. మరో ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. బీజాపూర్ డీఆర్‌జీ బృందానికి చెందిన జవాన్ దినేష్ నాగ్ ప్రాణాలు కోల్పోగా, ముగ్గురు జవాన్లు గాయపడ్డారని బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. గాయపడిన జవాన్ల పరిస్థితి ప్రమాదకరంగా లేదని, మెరుగైన చికిత్స కోసం తరలిస్తున్నట్లు చెప్పారు.

# శ్రీకృష్ణ శోభాయాత్రలో అపశృతి
## కరెంట్ షాక్ తో ఐదుగురు మృతి



మేడ్చల్ ఉప్పల్ పీఎస్ పరిధి రామంతపూర్ గోకులే నగర్ లో శ్రీకృష్ణ శోభాయాత్రలో అపశృతి చోటు చేసుకుంది. శోభాయత్రా ముగింపు దశలో కరెంట్ షాక్ తో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో నలుగురకి గాయాలు అయ్యాయి. వారిని స్థానిక మ్యాట్రిక్స్ ఆస్పత్రికి తరలించారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో బాగంగా శ్రీకృష్ణ శోభాయాత్ర ముగింపు సమయంలో రథాన్ని తీసుకెళ్లే వెహికిల్ ఆగిపోవడంతో, ఓ పది మంది రథాన్ని నెడుతున్న క్రమంలో రథం పైన ఉన్న విద్యుత్ తీగలు రథానికి తాకడంతో సంఘటన జరిగింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఐదుగురు మృతదేహాలను మాట్రిక్స్ హాస్పిటల్ నుండి గాంధీ మార్చురీకి తరలించారు.



గాయాలైనా వారిలో ఒకరు మాట్రిక్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా, మరొకరు నాంపల్లి లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తుంది. మరో ఇద్దరు స్థానికంగా చికిత్స పొందుతున్నారు. మృతుల వివరాలు కృష్ణ అలియాస్ డైమండ్ యాదవ్(21) ఓల్డ్ రామంతపూర్), శ్రీకాంత్ రెడ్డి(35), సురేష్ యాదవ్(34 ఓల్డ్ రామంతపూర్), రుద్ర వికాస్(39), రాజేంద్ర రెడ్డి(45). పోలీసులు ఘటన పై దర్యాప్తు చేస్తున్నారు.

# బంజారాహిల్స్ లో గజం భూమి రూ 350
## మేయర్ విజయలక్ష్మికి కట్టబెట్టిన బీఆర్ఎస్ సర్కార్

హైదరాబాద్హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి భూదాందను కరాటే కళ్యాణి బయటపెట్టారు. బంజారాహిల్స్ పెద్దమ్మ గుడికి స్థలం కేటాయించకపోవడంతో మేయర్ భూదందా వెలుగులోకి వచ్చింది. పెద్దమ్మ గుడికి 1000 గజాలు కేటాయించలేదు కానీ 2023లో టిఆర్ఎస్ ప్రభుత్వంలో 1500 గజాలు రెగ్యులరైజ్ చేయించుకున్న ఆధారాలు కరాటే కళ్యాణి బయటపెట్టారు. రూ 350 చొప్పున గజం అంటూ గద్వాల విజయలక్ష్మి కి రెగ్యులరైజ్ చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఏ అర్హత ఉందని గద్వాల విజయలక్ష్మి కి 1500 గజాల భూమిని కేటాయించారో ఆ వివరాలు బయటపెట్టాలని కరాటే కళ్యాణి డిమాండ్ చేసారు.


# రోగులతో ఆస్పత్రుల కిటకిట...

హైదరాబాద్, ఆగస్టు 18, తెలంగాణలో విష జ్వరాలు పెరిగిపోతున్నాయి. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వాటితో పాటు వైరల్ ఫీవర్స్ వణికిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఎక్కువగా వర్షాలు పడుతుండటంతో దోమల వ్యాప్తి ఎక్కువయింది. దీంతో ఎక్కువ మంది జ్వరపీడితులు తెలంగాణలో కనిపిస్తున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులన్నీ రోగులతో కిటకిటలాడుతున్నాయి. జ్వరం, జలుబు, ఒళ్లునొప్పులతో ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య పెరిగిపోయింది. అదే సమయంలో డెంగీ జ్వరం కూడా తెలంగాణను వణికిస్తుంది. మరొకవైపు మలేరియా వ్యాధి కూడా ప్రబలుతోందని లెక్కలు చెబుతున్నాయి. అనేక మంది ఇన్ పేషెంట్లుగా ఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందుతున్నారు. గత రెండు వారాల నుంచి భారీ వర్షాలు నమోదు అవుతుండటంతో దోమల వ్యాప్తి పెరిగిందని వైద్యులు చెబుతున్నారు.

తెలంగాణలోని హైదరాబాద్ తో పాటు అన్ని ప్రాంతాల్లో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని వైద్యులు తెలిపారు. ప్రధానంగా ములుగు, మహబూబ్ నగర్, మెదక్, యాదాద్రి భువనగిరి, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, వరంగల్, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో జ్వరాలతో ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ఈ ఏడాది ఇప్పటి వరకూ దాదాపు మూడు వేలకుపైగా డెంగీ కేసులు నమోదయినట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. ప్లేట్ లెట్స్ పడిపోతుండటంతో రక్త సేకరణ కూడా ఖర్చుతో కూడిన విషయంగా మారింది.

రక్తదాతలు సహకరిస్తున్నప్పటికీ అందరూ ప్రయివేటు ఆసుపత్రిలో చేరే స్తోమత లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రులు కూడా రోగులతో కిటకిటలాడిపోతున్నాయి. దీంతో పాటు చికెన్ గున్యా కేసులు కూడా ఎక్కువగా ఉన్నాయంటున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకూ పదమూడు లక్షల మంది జ్వరాన పడినట్లు వైద్య శాఖ అధికారులు విడుదల చేసిన గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత కూడా ప్రజలను ఇబ్బందులను పెడుతుంది. ఓపీ కౌంటర్ల వద్ద కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో రద్దీ పెరిగింది. జ్వరంతో వచ్చిన వారికి పరీక్షలు చేసి వారికి రోగ నిర్ధారణ చేసే సమయానికి తలదాచుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. మొత్తం మీద తెలంగాణలో జ్వరంతో బాధపడుతున్న వారి సంఖ్య లక్షల్లో ఉందని చెబుతున్నారు. ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# క్లిక్.. క్లిక్..-నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం




ఎన్నో భావాలను ఒక్క చిత్రంతో తెలిపే గొప్పదనం ఒక్క ఫోటోగ్రఫీకి ఉంది. ఈ ఆధునిక కాలంలో మానవజీవితంతో ఫోటోగ్రఫీకి విడదీయలేని బంధం ఉంది. ఫోటోగ్రఫీకి శతాబ్ధాల చరిత్ర ఉంది. ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం ఆగస్టు 19 న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. లూయిస్ డాగ్యురే అభివృద్ధి చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్‌లను ఏకం చేయడానికి మరింత మందిని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 19 న ప్రపంచ స్థాయిలో జరుపుకుంటారు. ఫోటోగ్రఫీ అనేది గ్రీకు పదం నుండి వచ్చింది. ఫోటో అంటే కాంతి, గ్రాఫి అంటే తీసుకోవడం. ప్రపంచ ఫోటో దినోత్సవం, దీనిని 19 ఆగష్టు 1910న మొదటగా జరుపుకున్నారు. ఫోటోగ్రఫీ దినోత్సవం డాగ్యురో అనే శాస్త్రవేత్త ఆవిష్కరణల నుండి ఉద్భవించింది. ఫ్రెంచ్‌దేశానికి చెందిన లూయిస్ డాగ్యురే, జోసెఫ్ నైస్‌ఫోర్ నీప్స్ అభివృద్ధి చేసిన ఫోటోగ్రఫీ ప్రక్రియల గురించి 1839 జనవరి 9న ఫెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ డాగ్యూరే టైప్ ప్రాసెస్‌ను అధికారికంగా ప్రకటించింది. తర్వాత కొద్దినెలలకు 1839 ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం ఫోటోగ్రఫీపై పెటెంట్ హక్కులను కొనుగోలు చేసి దానిని ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ఏటా ఆగస్టు 19ని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంగా జరుపుతున్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫిక్ కౌన్సిల్ 1991 నుంచి దేశంలో ప్రతియేటా ఆగస్టు 19న ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపడం ప్రారంభించింది. మనదేశంలో 1840లోనే ఫోటోగ్రఫీ కి సంబంధించిన ఆనవాళ్ళు ఉన్నాయి. మొట్ట మొదటిగా కలకత్తాలో కేలోటైపు మొదటి ఫోటోగ్రఫీ స్టూడియో స్థాపించారు. ఇదే భారతదేశంలో మొట్టమొదటి స్టూడియో. ఇప్పటికి 8 చౌరంగీరోడ్డు కల కత్తాలో నిల్చి ఉన్నది. 1854లో ఫొటో గ్రాఫిక్ సొసైటీ ఆఫ్ బాంబే స్థాపించబడింది. మనదేశంలో ఇది మొట్టమొదటి ఫొటోక్లబ్బు. ఆ తర్వాత ఇది ఫొటోగ్రఫీ సొసైటీ ఆఫ్ ఇండియాగా మార్పు చెందింది. అప్పట్లో కేవలం బ్రిటీష్‌రాజు, జమిందారులకు మాత్రమే దీన్ని ఉపయోగించేవారు. 1877 నుంచి ఫొటోగ్రఫీ సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. జేఎన్‌టీయూలో బ్యాచ్‌లర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వెంకటేశ్వర ఫైనార్ట్స్ కళాశాల, లకోటియా ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూట్‌లలో ఫొటోగ్రఫీలో శిక్షణనిస్తున్నారు. వీటిలోనే కాకుండా పలు ప్రైవేట్ శిక్షణ కేంద్రాల్లో కూడా ఫొటోగ్రఫీలో శిక్షణ ఇస్తున్నారు. ఫొటోగ్రఫీ నాలుగేళ్ల కోర్సులో ఎనిమిది సెమిస్టర్లుంటాయి. 30 సీట్లను ప్రవేశపరీక్ష ద్వారా భర్తీ చేస్తారు. ఫ్యాషన్, పారిశ్రామిక, పర్యాటక, ట్రావెల్, జర్నల్‌లకు సంబంధించి ఫొటోగ్రఫీ, కంప్యూటర్ గ్రాఫిక్స్‌లో కూడా శిక్షణ ఉంటుంది. ఫొటోగ్రఫీలో ఒకప్పుడు పురుషులు మాత్రమే ఉండేవారు. కానీ ప్రస్తుతం పురుషులతో సమానంగా మహిళలు కూడా ఈ రంగంపై మక్కువ కనబరుస్తున్నారు.

# పిల్లల్ని కననున్న రోబోట్స్...

బీజింగ్, ఆగస్టు 18, సాంకేతిక విప్లవం మనిషిని సోమరిని చేస్తోంది. అవసరమైన ఆవిష్కరణలతోపాటు అవసరం లేని ఆవిష్కరణలూ మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఇవి మనిషిని లేజీగా చేస్తున్నాయి. కనీస పనులు కూడా చేసుకోకపోవడంతో చాలా మంది శారీరక వ్యాయామం లేక రోగాల బారిన పడుతున్నారు. ఒకవైపు ఒంటికి శ్రమ ఉండాలని ఉదయం, సాయంత్రం మైదానాల్లో కసరత్తు చేస్తున్నారు. జిమ్ముల్లో కొవ్వు కరగదీసుకుంటున్నారు. మరోవైపు ఇంటి పనులకు యంత్రాలను సమకూర్చుకుంటున్నారు. అమ్మతనం అనేది స్త్రీకి గొప్ప వరం. ప్రతీ మహిళ మాతృత?వం కోసం ఎదురు చూస్తుంది. కానీ పెరుగుతున్న టెక్నాలజీ, గ్లామర్ మోజు ఇప్పుడు అమ్మతనాన్ని అంగడి వస్తువును చేసింది. ఇప్పటికే అద్దె గర్భాల్లో పిల్లలను పెంచుతున్నారు. ఇక ఇప్పుడు చైనా దీనికి సాంకేతికతను జోడించింది. మరో అద్భుతమైన ఆవిష్కరణకు సిద్ధమవుతోంది. కృత్రిమ గర్భంతో పిల్లలను జన్మనిచ్చే రోబోను అభివృద్ధి చేస్తూ, సంప్రదాయ గర్భధారణ పద్ధతులకు ప్రత్యామ్నాయాన్ని అందించే దిశగా అడుగులు వేస్తోంది. సింగపూర్‌లోని నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీకి చెందిన డా. జాంగ్ కిఫెంగ్ నేతృత్వంలో ఈ పరిశోధన కొనసాగుతోంది. 2026 నాటికి ఈ రోబో ప్రోటోటైప్ సిద్ధం కానుంది. దీని ధర సుమారు రూ.12.96 లక్షలుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ రోబో కీలక భాగం కృత్రిమ గర్భం, ఇది సహజ గర్భధారణ ప్రక్రియను అనుకరిస్తుంది.

ఈ రోబోలో అమ్నియోటిక్ ఫ్లూయిడ్‌ను పోలిన కృత్రిమ ద్రవంతో నిండిన గర్భాశయం ఉంటుంది. శిశువు అభివృద్ధికి అవసరమైన పోషకాలను ఒక ట్యూబ్ ద్వారా సరఫరా చేస్తారు. ఈ సాంకేతికత సంప్రదాయ ఇన్‌క్యుబేటర్లకు భిన్నంగా, గర్భం దాల్చినప్పటి నుంచి శిశు జననం వరకు పూర్తి ప్రక్రియను నిర్వహిస్తుంది. ఈ సాంకేతికత జంతు పరీక్షలలో విజయవంతమైన ఫలితాలను చూపించినట్లు తెలుస్తోంది. ఇప్పుడు దీనిని హ్యూమనాయిడ్ రోబోలో అనుసంధానించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇనుములో హృదయము మొలిచెనే అని ఓ సినీకవి రాసినట్లుగా.. ఇనుములో ఇప్పుడు శిశువు ప్రాణం పోసుకోబోతోంది. ఈ రోబో ఆవిష్కరణ వైద్య, సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకురాగలదు. సంతానలేమి సమస్యలతో బాధపడే జంటలకు ఇది కొత్త ఆశాకిరణంగా మారవచ్చు. సంప్రదాయ గర్భధారణ భారాన్ని తప్పించుకోవాలనుకునే యువతకు ఈ సాంకేతికత ఒక ప్రత్యామ్నాయంగా ఉపయోగపడవచ్చు. అయితే, ఈ సాంకేతికత సామాజిక నిర్మాణాలపై, ముఖ్యంగా కుటుంబ వ్యవస్థ, తల్లి-శిశు బంధంపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. కృత్రిమ గర్భంలో శిశువు పెరగడం మానవ సంబంధాలపై ఎలాంటి మానసిక ప్రభావం చూపుతుంది? ఈ పద్ధతిలో జన్మించిన శిశువుల హక్కులు, వారి గుర్తింపు ఎలా ఉంటుంది? ఈ సాంకేతికత దుర్వినియోగం కాకుండా చూసేందుకు ఎలాంటి చట్టపరమైన చర్యలు అవసరం? ఈ ప్రశ్నలకు సమాధానాలు కనుగొనేందుకు చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ అధికారులతో కైవా టెక్నాలజీ సంప్రదింపులు జరుపుతోంది. సమాజం ఈ సాంకేతికతను ఎలా స్వీకరిస్తుందనేది ఇంకా చర్చనీయాంశంగా మిగిలిపోయింది. ఇక ఈ రోబో రూ.12.96 లక్షల ధరతో అందుబాటులో ఉంటుందా అనే సందేహం కలుగుతోంది. అయినప్పటికీ, సంతానలేమి చికిత్సలకు ప్రస్తుతం ఖర్చవుతున్న మొత్తాలతో పోలిస్తే, ఈ ధర సమంజసంగా కనిపిస్తోంది.

ఈ సాంకేతికత వాణిజ్యపరంగా విజయవంతమైతే, భవిష్యత్తులో ధరలు తగ్గే అవకాశం ఉంది. కృత్రిమ గర్భంతో రోబో శిశు జననం అనేది సైన్స్ ఫిక్షన్ నుంచి వాస్తవంగా మారుతున్న ఒక అద్భుతమైన ఆలోచన. ఈ సాంకేతికత సంతానలేమి సమస్యలను పరిష్కరించడంలో, గర్భధారణ సవాళ్లను తగ్గించడంలో గణనీయమైన పాత్ర పోషించగలదు. అయితే, దీని నీతి, సామాజిక, చట్టపరమైన పరిణామాలను జాగ్రత్తగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

# విజయవాడ-హైదరాబాద్ మార్గంలో భారీ ట్రాఫిక్ జామ్



నల్గొండ విజయవాడ-హైదరాబాద్ నేషనల్ హైవే (ఔఊ-65)పై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పండుగలు, వీకెండ్ సెలవులు, భారీ వర్షాలు వల్ల నగరవాసులు టూర్లకు వెళ్లడంతో తిరిగి నగరానికి వచ్చే వాహనాలతో ఒక్కసారిగా రద్దీ ఏర్పడింది. అదనంగా నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం కూడా ట్రాఫిక్ జామ్కి కారణం. పెద్దకాపర్తి నుంచి చిట్యాల వరకు వాహనాలు గంటల తరబడి నిలిచిపోగా, పోలీసులు ట్రాఫిక్ను క్రమబద్ధీకరిస్తున్నారు.

# బనకచర్ల వాటర్ ఫైట్...

హైదరాబాద్, ఆగస్టు 18, ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య మళ్లీ బనకచర్ల ప్రస్తావన వచ్చింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ ప్రస్తావన తీసుకొచ్చారు. తమ పాత వాదనలని వినిపించారు. బనకచర్లతో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదని చంద్రబాబు పునరుద్ఘాటించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం స్పందించారు. నీటి వాటా హక్కులపై రాజీలేదని తేల్చి చెప్పారు. కొద్ది రోజుల కిందట బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని తెరపైకి తెచ్చారు ఏపీ సీఎం చంద్రబాబు. కృష్ణా, గోదావరి మిగులు జలాలను సముద్రంలోకి వృథా పోకుండా.. బనకచర్ల ప్రాజెక్టుకు తరలిస్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని.. తప్పకుండా ఈ ప్రాజెక్టును నిర్మిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటించారు. అది మొదలు రచ్చ రచ్చగా మారుతోంది. అయితే తెలంగాణలో ఇది రాజకీయ వివాదానికి దారితీసింది. ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ సీఎం రేవంత్ కు మంచి సంబంధాలే ఉన్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఈ ప్రాజెక్టు ప్రస్తావన తీసుకొచ్చేసరికి తెలంగాణలో రేవంత్ ప్రత్యర్థులు ఆరోపణలు చేయడం ప్రారంభించారు. రేవంత్ సహకారంతోనే చంద్రబాబు ఆ ప్రాజెక్టు ఆలోచన తెరపైకి తెచ్చారని ఆరోపించారు. రాజకీయంగా ఇబ్బందుల్లో ఉన్న బిఆర్ఎస్ ఈ అంశాన్ని తీసుకొని గొంతు ఎత్తడం ప్రారంభించింది. అయితే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో అనేక రకాల అంశాలను తెరపైకి తెచ్చారు. తాము ఒప్పుకోమని కూడా చెప్పుకొచ్చారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్రం సైతం ఈ ప్రాజెక్టు విషయంలో నిస్సహాయత వ్యక్తం చేసింది. ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులను నిరాకరించింది. అయితే కేవలం తెలంగాణ నుంచి వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకుంది. అప్పటినుంచి ఈ అంశం విషయంలో ఇరు రాష్ట్రాలు సైలెంట్ గా ఉన్నాయి. అయితే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రసంగాలు చేశారు. ఈ క్రమంలోనే బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని మరోసారి గుర్తు చేశారు. బనకచర్లతో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎవరు అభ్యంతరం చెప్పాల్సిన పనిలేదని.. సముద్రంలో వృథాగా పోయే నీటిని మాత్రమే వాడుకుంటామని తేల్చి చెప్పారు. ఎక్కువ రాష్ట్రాల వరద నీటితో నష్టాలను భరిస్తున్నామని.. అదే వరద నీటిని వాడుకుంటాం అంటే అభ్యంతరమేంటి అని చంద్రబాబు ప్రశ్నించారు. వరదను భరించాలి కానీ.. ఆ నీటిని వాడుకోవద్దా? అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. దీంతో చంద్రబాబు కామెంట్స్ వైరల్ అయ్యాయి. మరోవైపు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం ఈ అంశంపై వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల విషయంలో ఏపీ వాదనపై కౌంటర్ ఇచ్చారు.

నదుల్లో నీటి వాటా హక్కు పై రాజీలేదని తేల్చి చెప్పారు. తెలంగాణకు రావాల్సిన నీళ్ల వాటా దక్కించుకుంటాం అన్నారు. మన అవసరాలు తీరాక మాత్రమే మిగతా రాష్ట్రాలకు నీరు అందిస్తామని తేల్చి చెప్పారు. గత ప్రభుత్వం లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని విమర్శించారు.

ఇప్పటికే బనకచర్లపై ఇరు రాష్ట్రాల మధ్య వివాదం పతాక స్థాయికి చేరుకున్న తరుణంలో.. ముఖ్యమంత్రులు తమ పంతాన్ని మరోసారి ప్రదర్శించడం విశేషం.

# నిర్మాతలు లేకపోతే బ్రతికేది ఎలా...

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రస్తుతం ఇండియన్ సినిమా రేంజ్ మారిపోయింది. లో బడ్జెట్ లో సినిమాలను చేసి సూపర్ సక్సెస్ గా నిలపాలనే ఆలోచన అయితే చేయడం లేదు. ఏ స్టార్ హీరోని తీసుకున్న వందల కోట్లలో రెమ్యూనరేషన్ తీసుకుంటున్నారు. అలాగే సినిమా బడ్జెట్ కూడా భారీగా పెరిగిపోయింది. తద్వారా ప్రేక్షకుడి మీద టికెట్ రూపంలో అదనపు భారం వేసి భారీ లాభాలను ఆర్జించాలని ప్రొడ్యూసర్లు భావిస్తున్నప్పటికి అది ఎంత మాత్రం సెట్ అవ్వడం లేదు. ఇక దానికి అనుగుణంగా ప్రేక్షకులు కూడా థియేటర్ కి రావడం తగ్గించారు. ముఖ్యంగా ఒక సినిమాకి బ్లాక్ బస్టర్ టాక్ వస్తే తప్ప వాళ్ళు థియేటర్ కి వచ్చి సినిమాని చూడడం లేదు. అది కూడా ఫ్యామిలీతో రావాలంటే చాలా ఇబ్బంది పడిపోతున్నారు. దీనివల్ల ప్రొడ్యూసర్లకి విపరీతమైన నష్టాలైతే వస్తున్నాయి. మరి ఈ నష్టాలకు కారణం ఎవరు ఈ నష్టాలను పూడ్చేది ఎవరు? నిజానికి ఒక సినిమా సక్సెస్ అయితే థియేట్రికల్ రైట్స్ రూపంలో గానీ, సాటిలైట్ రైట్స్ లో గాని, ఓటిటి ప్లాట్ఫామ్స్ ద్వారా గాని ప్రొడ్యూసర్లు కొంతవరకు లాభాలను సంపాదిస్తారు. కానీ సినిమాలు ఫ్లాప్ అయితే మాత్రం ప్రొడ్యూసర్లకి వందల కోట్లలో నష్టాలు వచ్చి పడుతున్నాయి. మరి దీనికి కారణం ఏంటి ఒక సినిమా ఫ్లాప్ అవ్వడానికి ముఖ్య కారణం ఎవరు అనీ ధోరణిలోనే ఇప్పుడు చాలా రకాల చర్చలైతే జరుగుతున్నాయి. నిజానికి దర్శకుడు ఒక సినిమాని ప్రాణం పెట్టి తీసినప్పుడే ఆ సినిమా సూపర్ సక్సెస్ ని సాధిస్తుంది? లేకపోతే మాత్రం ఎవరు ఎలాంటి నటనను కనబరిచిన కూడా ఆ సినిమా సక్సెస్ అయితే సాధించదు. కాబట్టి సినిమా ఫెయిల్యూర్ కి మూల కారణం దర్శకుడవుతాడు. ఆ సినిమా సక్సెస్ కి అతనే కారణం అవుతాడు, అలాగే ఫెయిల్యూర్ వచ్చినప్పుడు కూడా తనే బాధ్యత వహించాల్సి ఉంటుంది? అందువల్ల మంచి కథలతో సినిమాలను చేసి సూపర్ సక్సెస్ ని సాధిస్తే బాగుంటుంది. అంతే తప్ప నాసిరకం కథలతో సినిమాలను చేసి ప్రొడ్యూసర్లకు విపరీతమైన నష్టాలను తెచ్చి పెడితే వాళ్లు వాటిని రికవరీ చేసుకోలేక అమ్ముకోవాల్సిన పరిస్థితి అయితే ఏర్పడవచ్చు? ఇక ప్రస్తుతం ప్రొడ్యూసర్ నాగ వంశీ పరిస్థితి కూడా అలాగే తయారైంది. కింగ్డమ్ సినిమాతో 60 కోట్ల నష్టాన్ని చవిచూసిన ఆయన 'వార్ 2' సినిమాని తెలుగులో రిలీజ్ చేసి దాదాపు 50 కోట్ల నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొత్తానికైతే 100 కోట్లకి పైన నష్టం వచ్చిందిఇక తన బ్యానర్ నుంచి రాబోయే సినిమాలతో సూపర్ సక్సెస్ ని సాధించి ఆ నష్టాన్ని భర్తీ చేసుకోవాలనే ప్రయత్నం చేస్తున్నప్పటికి అది ఎంతవరకు సక్సెస్ అవుతోంది అనేది చెప్పలేని పరిస్థితి కాబట్టి ప్రొడక్షన్ ఖర్చులను తగ్గించి హీరోల రెమ్యూనరేషన్ ను తగ్గించి టికెట్ రేట్ తగ్గించినప్పుడే ప్రేక్షకులు థియేటర్ కి వస్తారు. అలాంటి రోజులు వచ్చినప్పుడే ప్రొడ్యూసర్లు నష్టాల బాట నుంచి లాభాల బాట పడతారని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు?

# 23తర్వాత ఎన్నికల నోటిఫికేషన్

హైదరాబాద్, ఆగస్టు 18 ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నేడు ఉదయం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సందిగ్ధత, ఎన్నికల నిర్వహణకు సంబంధించి విధించిన గడువుపై చర్చించారు. సెప్టెంబర్ చివరి నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు విధించిన గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించనున్నారనే దానిపై ఓ క్లారిటీ వచ్చేందుకు కీలకంగా భావిస్తున్న ఖంఅ సమావేశం తేదీ ఖరారుపై ఇరువురూ చర్చించినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సెప్టెంబర్ నెలాఖరులోపు ఎన్నికలను పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ.. బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా తేలకపోవడంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ అంశాలపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం ఈ నెల 23న సాయంత్రం 5 గంటలకు గాంధీ భవన్‌లో జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఈ సమావేశాన్ని నిర్వహించాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు సూచించారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. ఈ భేటీలో మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు వంటి ప్రముఖులు పాల్గొన్నారు. పీఏసీ సమావేశంలో బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ సంస్థాగత నిర్మాణం వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 16, 17 వ తేదీల్లో పీఏసీ సమావేశం నిర్వహించాల్సి ఉండగా అది కుదరలేదు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఒక మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సెప్టెంబర్ చివరినాటికి ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కానందున కోర్టును గడువు కోరతామని పరోక్షంగా సంకేతాలిచ్చారు. పీఏసీ సమావేశంలో మెజారిటీ సభ్యుల అభిప్రాయాల ప్రకారం ఎన్నికల నిర్వహణపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. దీంతో అధికార పార్టీ ఎన్నికలకు సిద్ధమవుతుందా లేక వాయిదా కోరుతుందా అనేది ఉత్కంఠగా మారింది. ఎన్నికల నిర్వహణలో జరుగుతున్న జాప్యంపై క్షేత్రస్థాయిలో ప్రజలు, ఆశావహులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో పాలక వర్గాలు లేకపోవడం వల్ల నిధుల విడుదల జరగడం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు ఆగిపోయాయని, సమస్యలు పేరుకుపోతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలు పీఏసీ సమావేశం వైపు ఆసక్తిగా చూస్తున్నారు. పీఏసీ సమావేశం తర్వాత అధికార పక్షం ఏం నిర్ణయం తీసుకుంటుందనేది రానున్న రోజుల్లో స్పష్టమవుతుంది

# మంజీరా పోటెత్తింది

సంగారెడ్డి మంజీరా నది మహోగ్రరూపం దాల్చింది. డ్రోన్ దృశ్యాలు వరద ఉధృతికి అద్దం పడుతున్నాయి. వరద గుప్పిట్లో ఏడు పాయల ఆలయ పరిసరాలు వుండిపోయాయి. సింగూరు ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో ఘనపురం ప్రాజెక్టు పొంగిపోర్లుతున్నాయి. ఏడు పాయల ఆలయం వద్ద గర్భగుడి పై కప్పుకు వరద నీరు తాకింది. రోజురోజుకు మంజీరా నదికి వరద పోటు పెరుగుతోంది.

# ప్రకాశం బ్యారేజ్ కు భారీగా పెరుగుతున్న వరద

విజవాడ ప్రకాశం బ్యారేజ్ కు వరద తాకిడి పెరుగుతోంది. దాంతో అధికారుల మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేసారు. 70 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేసారు. ప్రస్తుతం 2.84 లక్షల క్యూసెక్కుల ఔట్ఫ్లో రేపటి లోగా 3.97 లక్షల క్యూసెక్కులకు అవకాశం పెరిగే అవకాశం వుంది. 20వ తేదీకి 7లక్షలకు చేరే అవకాశం ఉంది అని చెప్తున్నారు ప్రజలు, మత్స్యకారులను అప్రమత్తం చేస్తున్నారు.

# యూరియా సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలి...రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయం**

**రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి**

**పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు**

**యూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల**

**హాజరైన ఎస్పీ మహేష్ బి గితే**







**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 18: (ప్రజాబలం ప్రతినిధి)** వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు.సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఎస్పీ మహేష్ బి గితే వ్యవసాయ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు.మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు.రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు.ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.

సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం నువ్వంటే కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కోరత ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు.యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు.వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు.జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు..

జిల్లాలో యూరియా కేంద్రాల వద్ద యూరియా పంపిణీ సమయాల్లో.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. ఎవరైనా అక్రమంగా యూరియా దాచిపెట్టిన వ్యవసాయేతర పనులకు వాడిన వారి సమాచారం వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ అందించాలని సూచించారు.యూరియా అక్రమ రవాణా జరగకుండా జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు18 (ప్రజాబలం ప్రతినిధి)**సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ హాజరై పాపన్న చిత్రపటానికి నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

కార్యక్రమంలో ఇంచార్జి బీసీ సంక్షేమ అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, గౌడ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ డి. చంద్రయ్య స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ అందుకున్న సందర్భంగా జిల్లా న్యాయమూర్తి నీరజ ఈరోజు కోర్టు ఆవరణలో అభినందించారు

## వర్షాలపై సీఎస్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

### ఉత్తరాంధ్రలో తాజా పరిస్థితిని సిఎంకు వివరించిన సిఎస్ విజయానంద్



అమరావతి, ఆగస్ట్ 18: రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కుండపోతగా కురుస్తున్న వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌తో సోమవారం సచివాలయంలో సమీక్షించారు. అల్పపీడనం వాయుగుండంగా మారుతుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేయాలని సిఎస్‌కు సూచించారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో పలుచోట్ల నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహించడం, కొండప్రాంతాలు కోతలకు గురికావడంతో అధికారులు ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. భారీ వర్షాలు కొనసాగితే విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వాలని సూచించారు. ప్రజలకు సమాచారం అందించేలా అన్ని జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని... అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలని సిఎం అన్నారు. ముందస్తు సన్నద్దతతో, అప్రమత్తతో ప్రాణ, ఆస్థి నష్టం లేకుండా చూడాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతతోనే తెలంగాణ నుంచి పారిపోతున్న పరిశ్రమలు- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనం, నిర్లక్ష్యపు పాలనా విధానాలతోనే తెలంగాణకు రావాల్సిన భారీ పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో శ్రమించి రాష్ట్రానికి తీసుకొచ్చిన రూ.2,800 కోట్ల పెట్టుబడి, 2 వేల ఉద్యోగాల సామర్థ్యం గల 'కేన్స్' (kaynes ) టెక్నాలజీ' సెమీకండక్టర్ల పరిశ్రమ కాంగ్రెస్ సర్కార్ అసమర్థత కారణంగా గుజరాత్‌కు తరలిపోవడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వరుసగా పరిశ్రమలు తరలిపోతున్నా ఇప్పటివరకు రేవంత్ రెడ్డి కనీసం స్పందించడం లేదన్నారు. గతంలో తమ ప్రభుత్వం ఎంతో శ్రమించి కర్ణాటకకు వెళ్లాల్సిన కేన్స్ పరిశ్రమను తెలంగాణకు రప్పించిందన్న కేటీఆర్, వారు కోరిన వెంటనే పది రోజుల్లోనే కొంగరకలాన్‌లో ఫాక్స్‌కాన్ పక్కనే భూములు కేటాయించామని తెలిపారు. తమ పారదర్శక పాలన, చిత్తశుద్ధి తో తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన ఆ సంస్థ, నేడు కాంగ్రెస్ అవినీతి, అసమర్థ పాలన కారణంగానే రాష్ట్రం విడిచి వెళ్లిపోయిందని కేటీఆర్ విమర్శించారు.

**కాంగ్రెస్ పాలనలో ఆటో-డిస్ట్రక్షన్ మోడ్‌లోకి తెలంగాణ**

పెట్టుబడులు తేవడంలో, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రత్యేక కృషి ఏమీ లేదు..తెలంగాణ ఆటో పైలెట్ మోడ్ లో ఉందని కారుకూతలు కూసిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం వేరే రాష్ట్రాలకు తరలిపోతున్న పరిశ్రమలపై ఏం సమాధానం చెప్తారని కేటీఆర్ నిలదీశారు. రేవంత్ సిఎం అయ్యాక తెలంగాణ ప్రగతి ఆటో-డిస్ట్రక్షన్' (స్వయం విధ్వంసక) మోడ్‌లోకి వెళ్లిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. పదేళ్లపాటు కష్టపడి 'బ్రాండ్ హైదరాబాద్', 'బ్రాండ్ తెలంగాణ' ఇమేజ్‌ను బీఆర్ఎస్ నిర్మిస్తే, కొద్ది నెలల్లోనే దానిని కాంగ్రెస్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కమీషన్ల మీద తప్ప పరిశ్రమలను నిలుపుకోవడం, కొత్త పెట్టుబడులను ఆకర్షించడంలో ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టింపు లేదని కేటీఆర్ మండిపడ్డారు.

**రాష్ట్ర ప్రగతిపై కాదు.. ఢిల్లీకి డబ్బు పంపడంపైనే దృష్టి**

రాష్ట్రాభివృద్ధి, ఉద్యోగాల కల్పన లను పూర్తిగా గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, విచ్చలవిడిగా తెలంగాణ సంపదను దోచుకుంటుందని కేటీఆర్ విరుచుకుపడ్డారు. ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు తెలంగాణను ఏటీఎంగా మార్చి, ఇక్కడి సంపదను వారికి తరలించడం అనే పని మాత్రమే ఇవాళ ఆటో-పైలట్ మోడ్‌లో నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. తన ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోవడానికి ఢిల్లీ పెద్దలకు తెలంగాణను రేవంత్ రెడ్డి తాకట్టుపెట్టారని ఆరోపించారు.

**బూడిదలో పోసిన పన్నీరులాగా పదేళ్ల కృషి**

పెట్టుబడులకు స్వర్గధామంగా తెలంగాణను మార్చేందుకు గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అహరహం శ్రమించిందన్నారు కేటీఆర్. టీఎస్-ఐపాస్ వంటి విప్లవాత్మక విధానాలతో ప్రపంచస్థాయి కంపెనీలను ఆకర్షించిందని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ఆ కృషి అంతా బూడిదలో పోసిన పన్నీరు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'కేన్స్' (kaynes ) టెక్నాలజీ సంస్థ గుజరాత్ కు తరలిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు ఒక హెచ్చరిక మాత్రమే అన్న కేటీఆర్, ఇప్పటికైనా రేవంత్ కళ్లు తెరిచి పారిశ్రామిక ప్రగతిపై దృష్టి సారించాలని సూచించారు. లేకపోతే మరిన్ని కంపెనీలు రాష్ట్రం విడిచిపోయే ప్రమాదం ఉందని కేటీఆర్ హెచ్చరించారు.

## యూరియా పక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలి

**టాస్క్ ఫోర్స్ బృందాలతో గట్టి నిఘా ఏర్పాటు చేయాలి.**
**వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు.**
**కలెక్టర్లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల,సీ.ఎస్ వెల్లడి.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/వ్యవసాయ అవసరాల కోసం కేటాయిస్తున్న యూరియా ఎరువులను పక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు స్పష్టం చేశారు. సోమవారం వారు రాష్ట్ర సచివాలయం నుండి వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్,సంచాలకులు గోపి తదితరులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఆయా జిల్లాలలో అందుబాటులో ఉన్న యూరియా ఎరువుల నిల్వలు, పంపిణీ తీరుతెన్నులను సమీక్షిస్తూ, కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.వ్యవసాయ, ఇతర శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించుకుని,ఎక్కడ కూడా యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని మంత్రి తుమ్మల సూచించారు. ముందస్తుగానే రుతుపవనాలు ప్రవేశించి సమృద్ధిగా వర్షాలు కురుస్తుండడం వల్ల పత్తి, వరి, మొక్కజొన్న తదితర అన్ని రకాల పంటలను రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏకకాలంలో సాగు చేస్తున్నారని అన్నారు. దీంతో గత సంవత్సరంతో పోలిస్తే, ఈ సీజన్ లో ఇదే సమయానికి ఇప్పటికే లక్ష మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలను ఎక్కువ మొత్తంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. అయితే, అనేక కారణాల వల్ల కేంద్రం నుండి రాష్ట్ర అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు రాష్ట్రానికి రావడం లేదని,కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఇంకనూ రావాల్సి ఉందని మంత్రి వివరించారు,దీనిని దృష్టిలో పెట్టుకుని అందుబాటులో ఉన్న ఎరువులను, ప్రత్యేకించి యూరియా నిల్వలను సజావుగా పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు హితవు పలికారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ప్రతి జిల్లాలోని ఆయా మండలాల వారీగా సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను నిరంతరం పరిశీలన చేస్తూ, అవసరం ఉన్న ప్రాంతాలకు సర్దుబాటు చేయాలని సూచించారు. ఎక్కడ కూడా యూరియా స్టాక్ లేదు అనే అభద్రతా భావం రైతుల్లో నెలకొనకుండా, వారి అవసరాలకు సరిపడా యూరియాను అందించేలా అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. ఎరువుల స్టాక్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ, వారిలో నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు.

యూరియా అక్రమ రవాణా జరగకుండా, వ్యవసాయేతర అవసరాలకు వినియోగించకుండా కోళ్ల ఫారాలు, పేపర్ మిల్లులు, ఆయా పరిశ్రమలలో తనిఖీలు జరపాలని ఆదేశించారు. పొరుగు రాష్ట్రాలకు ఆనుకుని ఉన్న సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేకంగా చెక్ పోస్ట్ లను నెలకొల్పి, యూరియా ఎరువులు దారి మళ్ళకుండా చూడాలన్నారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో పోలీసు శాఖ కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. అదే సమయంలో యూరియాను అవసరానికి మించి వినియోగించకుండా, ఒకేసారి ఏకమొత్తంలో యూరియా కొనుగోలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.

యూరియా ఎరువులు జిల్లా సరిహద్దులు దాటకూడదు : జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య .

జిల్లాలో ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచడం జరిగిందని కలెక్టర్ పి ప్రావీణ్య స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు లు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా ఎస్ పి పారితోష్ పంకజ్ తో కలిసి కలెక్టర్ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని సహకార సంఘాలలో ఎరువుల నిల్వలు అందుబాటులో ఉండేలా అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఒక్క ఎరువు బస్తా కూడా అక్రమంగా జిల్లా సరిహద్దులు దాటి వెళ్ళకుండా గట్టి నిఘా కొనసాగించాలని అన్నారు. సొసైటీలలో ఎరువుల స్టాక్ ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రైవేట్ విక్రయ కేంద్రాలను కూడా మండల వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా తనిఖీ చేసేలా చూడాలన్నారు. ఎక్కడైనా ఎరువుల విక్రయాల్లో అవకతవకలకు పాల్పడడం, బ్లాక్ మార్కెట్ కు తరలించడం, నిర్ణీత ధర కంటే ఎక్కువ ధరకు విక్రయాలు జరపడం, ఎరువులను పక్కదారి పట్టించడం వంటివి గుర్తిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుత ఖరీఫ్ తో పాటు వచ్చే రబీ సీజన్ లో కూడా ఎరువుల కొరత నెలకొనకుండా ఇప్పటినుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు,ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ ,జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడిగా బండ మల్లేశం యాదవ్ నియామకం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డి బోయిన గోపి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి కమిటీని నియమించడం జరిగింది. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడిగా వేములవాడ రూరల్ మండలం మాజీ మండల అధ్యక్షుడు బిజెపి సీనియర్ నాయకుడు బండ మల్లేశం యాదవ్ ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా బండ మల్లేశం యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ బిజెపి పార్టీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణకు, ప్రస్తుత అధ్యక్షుడు రెడ్డి బోయిన గోపికి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ కు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్రరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. నాపై నమ్మకంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్ష పదవి ఇచ్చినందుకు బిజెపి నాయకులు, కార్యకర్తల అండదండలతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని, అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికలలో సిరిసిల్ల మరియు వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో అన్ని వార్డులలో పోటీ చేసి చైర్మన్ పీఠం చెదక్కించుకుంటామని అందుకు నా వంతు సాయశక్తుల కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం
## ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ఫిర్యాది సమస్యలను విని, వారి సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేయవలసిందిగా యస్.హెచ్.ఓ లకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి,వారి సమస్యలను ఓపికగా విని, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత యస్.హెచ్.ఓ. లకు ఫోన్ ద్వారా మాట్లాడి, వారి సమస్య స్థితిని అడిగి తెలుసుకున్నారు,చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది,జిల్లా ప్రజలు తమ సమస్యకు పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛంధంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, సత్వర న్యాయం చేసేందుకు, పోలీసుశాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా జిల్లా ఎస్పీ సూచించారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం
## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/బడుగు, బల హీన వర్గాల ప్రజలను వేధించిన వారిపై పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు,సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట నూతన పాపన్న విగ్రహాన్ని మంత్రి దామోదర రాజనర్సింహతో కలసి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆవిష్కరించారు,సంగారెడ్డి ఐబీ నుంచి కలెక్టరేట్ వరకు గౌడ కులస్తుల బైక్ ర్యాలిని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి,వర్ధంతి లను అధికారికంగా జరిపించిందని గుర్తు చేస్తారు,కలెక్టరేట్ ఎదుట ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి స్థలం కేటాయించినట్లు తెలిపారు,జిల్లా గౌడ సంఘం భవనానికి 1 ఎకరా స్థలం నిధులు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు,ప్రస్తుత ప్రభుత్వం భవనం పూర్తి అయ్యేవరకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## అప్పాజీపల్లి లో లక్ష్మీ నరసింహ స్వామి అభిషేకం అలంకరణ



**ప్రజాబలం కొల్చారం మండలం ఆగస్టు 18** లిఅందరికి నమస్కారం ప్రతి సవంత్సరం మాదిరిగానే ఈసారి మన గ్రామం అప్పాజీపల్లి లో శ్రావణమాసం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారికి అభిషేకం అలంకరణ పూజ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో నాయిని సునీతా వెంకట్ గౌడ్ (మాజీసర్పంచ్ ) కన్నీబోయిన ధనరాజ్ (ముదిరాజ్ సంఘము అధ్యక్షులు)సదాల తిరుపతి. తిమ్మాకాపల్లి గోపాల్, నర్సింలు, పితిరి రవి, శ్రీహరి, చింతల కిషన్, భాగయ్య, వేణు. శరత్, కొరంపల్లి వెంకటేశం, రాజు ,అనిల్, చింతల కృష్ణా, మహేష్, బిక్షపతి, యువకులు పెద్దలు, మహిళలు గ్రామస్థులు అందరూ పాల్గొని విజయవంతం చెయ్యడం జరిగింది ఓం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి యే నమః

## సృష్టి సాక్ష్యాలు చిత్రా కవిత సంపుటి ఆవిష్కరణ




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 18బీ**లయన్ సొతుకు రత్నజానకి రచించిన "సృష్టిసాక్ష్యాలు" చిత్రకవితా సంపుటిని, ఆదివారం సిఇఆర్ క్లబ్ లో సినీ,టివి గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ ఆవిష్కరించారు. 2023లో "మాకూ ఉన్నాయి రెక్కలు" వచన కవిత్వాన్ని మంచిర్యాలలో రచయిత, కాలమిస్ట్ అన్నవరం దేవేందర్ ఆవిష్కరించడం జరిగిందన్నారు. 2024లో లఘుప్రక్రియలో 500 శ్రీపదాలను రచించిన "మనోహరాలు" రెండవ సంపుటిని గోదావరిఖనిలో కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఇది మూడవ సంపుటి చిత్రకవితలు.ఈ పుస్తకాన్ని సహస్రాధిక గేయరచయిత మౌనశ్రీ మల్లిక్ మందమర్రిలో ఆవిష్కరించడం గొప్పవిషయమన్నారు.ఈ కార్యక్రమం



లైన్స్క్లబ్ ఆధ్వర్యంలో లయన్ సొతుకు సుదర్శన్ సొంత ఖర్చుతో అత్యంత భారీగా నిర్వహించడం జరిగిందన్నారు.ల యన్ సొతుకు రత్నజానకి రవీంద్ర భారతి, త్యాగరాయగానసభలో ,ప్రముఖుల చేతులమీదుగా సన్మానించబడ్డారు. ఉగాది,కీర్తి భాషాశ్రీ , తెలుగు వైభవ, పీచర సునీత పురస్కారాలను పొందారు. వ్యంజకాలు నానీలు ,రెక్కలు ,త్రిపదాలు ,పంచరత్నాలు సప్తపది, పలు ప్రక్రియతోపాటు కథలు వ్రాసారు. గిడుగు రామ్మూర్తి మనవరాలు పిఠాపురం జమిందార్ లక్ష్మీ పార్వతి, నందినీ సిధారెడ్డి, మంచిర్యాల ఎం ఎల్ ఏ నడిపెల్లి దివాకర్ రావుల చేతులమీదుగా సన్మానాలు పొందారు. లయన్ సొతుకు రత్నజానకి మొదటి, రెండవ పుస్తకాలు, నాగార్జున, కాకతీయ పరిశోధనలకు ఎంపికయ్యాయి. మొదటి పుస్తకానికి పీచర సునీత పురస్కారం వచ్చింది. ఈ చిత్రకవితల పుస్తకావిష్కరణ కార్యక్రమంలోదండనాయకుల వామనరావు, అల్లాడి శ్రీనివాస్, తోకల రాజేశం, నీళాదేవి, నోముల చంద్రశేఖర్, లైన్స్ క్లబ్ మెంబర్స్ రత్నం, పోల్ శ్రీను, సుదర్శన్, సతీష్ కౌట్ల అనిత లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ సొతుకు సుదర్శన్ రావుకి ఆ పుస్తకాన్ని సొతుకు రత్నజానకి అంకితమిచ్చారు. మౌనశ్రీ మల్లిక్ పుస్తకం గురించి మాట్లాడుతూ , మంచి రచనల కోసం ఎంతదూరమైన వస్తానని అనడం, మంచి సాహిత్యం పట్ల అభిమానాన్ని తెలియచేసింది.లయన్ సొతుకు రత్నజానకి మరెన్నో సంపుటీలు తీసుకురావాలని,అందుకోసం వారికి పూర్తి సహకారాన్ని అందిస్తున్న లయన్ సొతుకు సుదర్శన్ ని ఎంతగానో కొనియాడారు.

# తెలంగాణ యువ ప్రో కబడ్డీ కి నూకలమర్రి క్రీడాకారుడు ఎంపిక.



వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామ కబడ్డీ క్రీడాకారుడు చందనం ప్రశాంత్ యువ ప్రో కబడ్డీ జట్టులో స్థానం దక్కించుకున్నందుకు నూకలమర్రి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. చందనం ప్రశాంత్ గతంలో జాతీయ స్థాయి కబడ్డీలో పాల్గొని నూకలమర్రి గ్రామానికి పేరు తేవడం జరిగింది. ఆగస్టు నెల 24వ తేదీ నుండి ప్రారంభం కానున్న తెలంగాణ యువ ప్రో కబడ్డీ జట్టులో స్థానం దక్కించుకున్నందుకు చందనం ప్రశాంత్ ను జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు సోమినేని బాలు అభినందించారు. చందనం ప్రశాంత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, ప్రపంచ స్థాయి కబడ్డీలో పాల్గొని నూకలమర్రి గ్రామానికి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పండుగల ఇందిరమ్మ ఇండ్ల కడప పూజ.

## ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

## లబ్ధిదారులకు చీర సారె అందజేసిన ప్రభుత్వ విప్.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** ఆదివారం రోజున వేములవాడ పట్టణంలోని బాలానగర్ లో ఇందిరమ్మ ఇండ్లు కడప పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని చీర సారెను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ పేదల స్వంత ఇంటి కలను నెరవేర్చే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక యజ్ఞంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసపోయారని, కానీ నేడు ప్రతి అర్హత కలవారికి నిజంగా ఒక స్థిర నివాసం కలిగేలా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వ్యాఖ్యానించారు.

ప్రస్తుతం వేములవాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని, గ్రామాల నుండి పట్టణాల వరకు ఒక పండుగ వాతావరణ నెలకొన్నదని తెలిపారు. ఇప్పటికే చాలామంది లబ్ధిదారుల ఇండ్లకు బేస్మెంట్ పనులు పూర్తవగా, కొంతమంది లబ్ధిదారుల ఇండ్లు స్లాబ్ దశలో ఉన్నాయని, వారి ఖాతాల్లో నిధులు నేరుగా జమవుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ పట్టాల పంపిణీ సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వేములవాడ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చీర సారె అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కండ్లలో కనిపిస్తున్న ఆనందాన్ని చూశాక, ఎంత ధనం పెట్టిన ఆ సంతోషాన్ని కొనలేమని పేర్కొన్నారు. ఒకనాడు గుడిసెల్లో, రేకుల షెడ్లలో నివసించిన ప్రజలు, నేడు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినందుకు గర్వంగా భావిస్తున్నారని చెప్పారు. నాడు ఇందిరమ్మ ఇంటి రూపంలో ప్రజలకు ఆశగా అందించిన విధంగా, నేడు మళ్లీ అదే స్థాయిలో ఆదరణ లభిస్తుంది అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ముఖ్య లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతుంది. నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ, తెలంగాణను దేశానికి ఒక రోల్ మోడల్ గా నిలిపిందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# చందుర్తి ఇండియన్ గ్యాస్ గోదాంలో చోరీ.

# 7,000 నగదు ఎత్తుకెళ్లిన దుండగులు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, చందుర్తి,( ప్రజాబలం),** చందుర్తి మండల కేంద్రంలో గల దీక్షిత్ ఇండియన్ గ్యాస్ గోదాంలో చోరీ జరిగింది. చందుర్తి ఎస్ఐ జె. రమేష్ తెలిపిన వివరాలు ప్రకారం ఆ గోదాం యజమాని 16-08-2025 సాయంత్రం తాళం వేసి ఇంటికి వెళ్ళగా, ఆదివారం 17-08-2025 ఉదయం 8 గంటలకు తిరిగి వచ్చి చూడగా ఆఫీస్ రూమ్ గోడకు రంధ్రం చేసి లోపలికి చొరబడ్డారని తెలిపారు.

ఆఫీస్ గదిలోని రికార్డులు చెల్లాచెదురుగా పడి ఉండగా 7,000/- నగదు గల్లంతయినట్లు యజమాని ఫిర్యాదు చేశారు.

దీనిపై కేసు నమోదు చేసి, వేలి ముద్ర నిపుణులు, లూస్ కి ఆధ్వర్యంలో ఆధారాలు సేకరించడమే కాకుండా, సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలిస్తూ పోలీసులు విచారణ కొనసాగిస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

# ప్రజావాణికి 28 ఫిర్యాదులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులకు సూచించారు,సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 28 ఫిర్యాదులు అందాయి,జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు,కాగా,ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు,ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో కూలిన పెంకుటిల్లు నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించాలి.

## మండల సిపిఎం పార్టీ వినతి.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం రత్నంపేట గ్రామంలో దళిత సామాజిక వర్గానికి చెందిన ఎదురుగట్ల మల్లయ్య కుటుంబానికి చెందిన పెంకుటిల్లు గత వారం, పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మల్లయ్య దంపతుల పెంకుటిల్లు పూర్తిగా వర్షాలకు కూలిపోవడం జరిగింది. మల్లయ్య కుటుంబం రోడ్డుమీదికి వచ్చిన దుస్థితి ఏర్పడింది. ఎదురు గట్ల మల్లయ్య దంపతుల కుటుంబ పూర్తిగా పేదవారు కావడం వల్ల, కూలిపోయిన ఇల్లును మరమ్మతులు కూడా చేసుకునే ఆర్థిక స్తోమత లేని వారు, ప్రతిరోజు భార్య, భర్తలు కూలి పని చేసుకుంటూనే బ్రతికే పరిస్థితి కాబట్టి ప్రభుత్వం, రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార యంత్రాంగం ఆ కుటుంబనికి ఇల్లు నిర్మాణానికి సరిపడే ఆర్థిక సాయం అందించాలని, ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలకవర్గాలకు, అధికార యంత్రాంగానికి మండల సిపిఎం పార్టీ పక్షాన, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్కు విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రామంచా అశోక్, మరియు బాధిత కుటుంబ వా సభ్యులు పాల్గొన్నారు.ఖ

# రైతులకు యూరియాను సకాలంలో సరఫరా చేయాలి.

## వేములవాడ నియోజకవర్గ సిపిఐ పార్టీ ఇంచార్జ్ కదారి రాములు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం), తేదీ:18-08-2025** సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో రైతులకు యూరియా బస్తాలు దొరకక ఇబ్బంది పడుతున్నారని, కేంద్ర ప్రభుత్వం ఎరువులు, యూరియా బస్తాల కోట తగ్గించి రైతులను ఇబ్బందులు పెడుతున్నారని, రైతులు పండించిన పంటను కొనడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నెలల తరబడి నిరీక్షించేలా చేస్తున్నారని, ఇప్పుడేమో ఎరువులు, యూరియా కోసం వారాల తరబడి నిరీక్షించుట అవుతుందని, రైతే రాజు అని చెప్పే ప్రభుత్వాలు నీతులను ఆచరణలో పెట్టాలని, వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా, ఎరువులు, విత్తనాలు నాణ్యమైనవి అందించేలా చర్యలు తీసుకోవాలని, సిపిఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి కదారి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పెంబర్ రాజు, నరసయ్య, మల్లేశం, లచ్చయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 18:**మందమరి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు మడిపల్లి వెంకటేశ్వర గౌడ్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అలాగే బీసీ కార్పొరేషన్ చైర్మన్ మరియు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గౌడ సోదరులు పెద్ద ఎత్తున జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని కిలాస్పూర్ గ్రామంలో 18 -08- 1650లో జన్మించడం జరిగిందని గోల్కొండ కోట నేలిన తొలి బహుజన మహా రాజు అని రాజ్యాధికారం కోసం సామాన్యుడు ఆలోచించడానికి సాహసించని రోజులలో ఏకంగా గోల్కొండ రాజ్యాన్ని ఏలిన గొప్ప మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న అని 12 మందితో ప్రారంభించిన సైన్యం 12000 మంది సైన్యాన్ని తయారుచేసిన గొప్ప పోరాటయోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ల్రిప్రతి ఒక్కరూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ కనకయ్య గౌడ్, బుర్ర ఆంజనేయులు గౌడ్, వేణు గౌడ్, పోతునూరి ప్రభాకర్ గౌడ్, బండి శంకర్ గౌడ్ కత్తి నరసయ్య గౌడ్, నోముల వెంకన్న, గౌడ్ దూలం రవి గౌడ్, వడ్లకొండ రంజిత్ గౌడ్, నోముల పోచ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, గుడిసెల శంకరయ్య, పంజాల రాజయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జగదీష్ గౌడ్, రాజ్ కుమార్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వయీ పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వయీ పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవం పురస్కరించుకొని సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన నూతన విగ్రహాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు,అనంతరం విగ్రహానికి పూలమాల వేసి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్దార్ పాపన్న గారి పోరాటాలు,త్యాగాలు వెనకబడిన వర్గాల గౌరవాన్ని కాపాడటమే కాకుండా సామాజిక సమానత్వానికి మార్గదర్శకమయ్యాయని అన్నారు,ఆయన జయంతిని రాష్ట్ర స్థాయి వేడుకలుగా జరపడం గర్వకారణమని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో టి జి ఐ ఐ సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి, సంగారెడ్డి నియోజకవర్గం శాసన సభ్యులు చింతా ప్రభాకర్ ,జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజారక్షణ చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం బెల్లంపల్లి నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 18** : మంచిర్యాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజా రక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని తాండూర్ మండలంలోని బోయపల్లి గ్రామంలోని ఎస్.సి.కాలనీ,మండల కేంద్రంలోని రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్, నర్సాపూర్ ప్రాంతంలోని చెక్ డ్యామ్ ల వద్ద పరిస్థితులను బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్, తాండూర్ మండల తహశీల్దార్ జ్యోత్స్న, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వాగులు,నదులు ఉధృతంగా ప్రవహించే సమయంలో ప్రజలను, వాహనదారులను అటువైపుగా వెళ్లకుండా పోలీసు శాఖ సమన్వయంతో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని, రహదారులు,కల్వర్టులు దెబ్బతిన్న ప్రాంతాలలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా, వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడుతున్నామని,తెలిపారు. ప్రాణ నష్టం,ఆస్తి నష్టం,పశు నష్టం జరగకుండా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజల తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నంబర్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, జిల్లాలో 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు,రక్షణ పరికరాలతో తక్షణ సహాయం కోసం సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ లో ఘనంగా సర్దార్ సర్వాయి

## పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు.

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన వేడుకల్లో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల ఆకాంక్షలకు ప్రత్యేకగా అందరిని కలుపుకొని సామాజిక న్యాయం కోసం ఉద్యమించిన మహా నాయకుడు అని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ హైదరాబాదులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణానికి ఆయన జయంతి రోజున భూమి పూజ చేయడం గర్వకారణం అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశానికి మార్గదర్శకంగా నిలిచే విధంగా రాష్ట్రంలో కుల గణన చేపట్టినట్లు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న ఒంటరిగా కాదు, బహుజనులు అంతా కలిసి రాజ్యాధికార దిశగా పోరాటం చేసిన చరిత్ర గుర్తుచేస్తూ, నేడు కూడా రాజ్యాంగానికి లోబడి రిజర్వేషన్ల సాధనకు అందరు ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వేములవాడ పట్టణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ లో ఘనంగా విశ్వహిందూ పరిషత్

## ఆవిర్భావ వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో విశ్వహిందూ పరిషత్ స్థాపన దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆకారపు కేశవరం జాతీయ గోరక్షణ సహ కార దర్శి ముఖ్యఅతిథిగా పాల్గొని హిందువుల సంఘటితం కోసం గోహత్యలు అడ్డుకోవడం కోసం, మతమార్పిడిలను గురికాకుండా మట్ట మందిరాలు, వేదాలు, ఉపనిషత్తులు, దేశ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడడం కోసం 1964 సంవత్సరం శ్రీ కృష్ణాష్టమి రోజు బొంబాయి ప్రాంతంలో సాందీపని ఆశ్రమంలో ఆర్ఎస్ఎస్ రెండవ సర్ సంఘ్ చలగ్ గురూజీ వేలాదిమంది సాధువులు, సంతులు పీఠాధిపతులు, మఠాధిపతులతో విశ్వహిందూ పరిషత్ ని ప్రారంభించడం జరిగిందని, గత 62 సంవత్సరాలుగా ఎన్నో ఉద్యమాలు చేసి హిందువుల శ్రేయస్సు కోసం, సంఘటితం కోసం, నిరంతరం కృషి చేసిందని పేర్కొన్నారు. ఇట్టి సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్, గోరక్ష ప్రముఖ ఊట్కూరి. రాధా కిషన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు రుద్రోజ్ స్వరూప రాణి, సహ కార్యదర్శులు గడప కిషోర్ రావు, నాగుల రాము, పట్టణ కార్యదర్శి గౌరిశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ డైరెక్టర్ ఆత్మహత్యయత్నం

పల్నాడు నరసరావుపేటలో ప్రైవేట్ స్కూల్ డైరెక్టర్ ఆత్మహత్యయత్నం చేసాడు. రెయిన్ బో స్కూల్ డైరెక్టర్ బషీర్ ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్కూల్ లీజు అగ్రిమెంట్ విషయంలో కొన్ని రోజులుగా టీడీపీ నేతలు వాసిరెడ్డి రవి,రామూర్తి వేధిస్తున్నారని రెయిన్ బో స్కూల్ డైరెక్టర్ బషీర్ భార్య హేమలత ఆరోపించింది. టీడీపీ నేతల వేధింపులు భరించలేక ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు బషీర్ ఆరోపించాడు. బషీర్ పరిస్థితి విషమంగా ఉండటంతో నరసరావుపేట ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. లీజు అగ్రిమెంట్ ముగిసినా స్కూల్ ఖాళీ చేయడం లేదని టీడీపీ నేతలు వాదన.

# రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెక్కపల్లి

## గ్రామంలో మెగా కంటి వైద్య శిబిరం.

### 40 మందికి కంటి పరీక్షలు, 6 కి ఆపరేషన్ కు రిఫర్.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 30 నుండి 40 మందికి కంటి పరీక్షలు చేయగా, ఆరుగురు వ్యక్తులకు ఆపరేషన్ కోసం కరీంనగర్ లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఆపరేషన్ చేయించుకునే వారికి అవసరమైన ఔషధాలను ఉచితంగా అందజేయనున్నట్లు రాజన్న లైన్స్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో బీపీ, షుగర్, డయాబెటిస్, థైరాయిడ్ వంటి సమస్యలపై ప్రత్యేక వైద్య శిబిరాలు, ముఖ్యంగా మహిళల ఆరోగ్య పరిస్థితులపై



అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రాణాంతక వ్యాధి అయిన క్యాన్సర్ పై కూడా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు జాగృతి కల్పించడానికి లైన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. సేవా భావంతో గ్రామాల్లో పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి సహకరించే కార్యక్రమంలో యువత కూడా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మెగా కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన లభించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, రేకుర్తి కంటి ఆసుపత్రి డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని గ్రామాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా నరసయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి శ్రీనివాస్, ట్రెజరర్ తోట శేఖర్, చార్టెడ్ అధ్యక్షుడు గోస్కుల రవి, రోమాల ప్రవీణ్, అడ్డిక జైపాల్ రెడ్డి, దానే తిరుపతి, పసుల అంజయ్య, గోపు రమేష్, సుంకరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ శంభో శంకర.

## రాజన్న ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వరుస సెలవుల నేపథ్యం, మరియు శ్రావణ మాసం చివరి సోమవారం కావడంతో రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. రాజన్న ఆలయానికి తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల భక్తులు భారీ సంఖ్యలో ఆదివారం రాత్రి వరకే చేరుకున్నారు. భక్తులు వేకువజామునే తలనీలాలు సమర్పించి, పవిత్ర ధర్మగుండంలో కుటుంబ సమేతంగా పుణ్యస్నానాలు ఆచరించి, క్యూలైన్ల ద్వారా వెళ్లి, స్వామివారిని దర్శించుకొని, తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. శివునికి అత్యంత ప్రీతికరమైన కోడె మొక్కులను సైతం చెల్లించుకున్నారు. భక్తుల రద్దీతో కళ్యాణకట్ట, కోడెల క్యూ లైన్లు, ప్రసాద కౌంటర్ల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. స్వామి వారి దర్శనానికి మూడు గంటల నుండి నాలుగు గంటల సమయం పట్టింది. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం మొత్తం సందడిగా మారింది. భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా స్వామి వారి దర్శనానికి పోటెత్తినారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేసినారు. సోమవారం సాయంత్రం5:20 నిమిషాల వరకు 52,884 మంది భక్తులు రాజన్నను దర్శించుకున్నట్లు ఆలయ ఈవో రాదాబాయి తెలిపారు.

## గౌరవం నుంచి సేవా దిశగా - ఆది కార్తీక్ వినూత్న ఆలోచన.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తనయుడు ఆది కార్తీక్ ఒక వినూత్న ఆలోచ చేసి ప్రత్యేకమైన సామాజిక కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఎమ్మెల్యేకు అభిమానులు, నాయకులు గౌరవంగా శాలువాలతో సత్కరించిన వాటిని సాధారణంగా బీరువాలలో దాచిపెడతారు. దానివల్ల ఎవరికి ఎలాంటి ఉపయోగం లేదని ఆలోచన చేసిన ఆది కార్తీక్ వాటికి కొత్త జీవనం పోసే వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చాడు. ఫ్రం హానర్ టు యుమానిటీ పేరుతో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో తన తండ్రికి గౌరవంగా వచ్చిన శాలువాలను ఉపయోగించి చిన్నారుల కోసం పండుగ దుస్తులుగా మార్చుతున్నారు. నైపుణ్యం కలిగిన టైలర్లు, డిజైనర్లు కలిసి శాలువాలను ఆకర్షియమైన చిన్నపిల్లల దుస్తులుగా మార్చుతున్నారు. రాబోయే బతుకమ్మ పండుగ సందర్భంగా 500 నుండి1000 మంది పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఉచితంగా దుస్తుల పంపిణీ చేయనున్నారు. గౌరవాన్ని సేవగా మార్చడం మా లక్ష్యం అని ఆది కార్తికే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వల్ల యువతకు, సామాజిక బాధ్యత, సేవ తత్వానికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిల్వనున్నది. ఈ ఆలోచనను వేములవాడ నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్వాగతిస్తున్నారు.

## మహిళలు రాజకీయంగా చైతన్యం కావాలి

### మాజీ స్పీకర్ శ్రీ మధుసూదన చారి



హైద్రాబాద్ ఆగస్ట్ 18 మహిళలు రాజకీయంగా చైతన్యం తెచ్చుకొని ప్రజాసేవలో ముందంజలో ఉన్నప్పుడే మహిళా సాధికారికత సులభంగా సాధ్యమవుతుందనిమాజీ స్పీకర్ మధుసూదన చారి అన్నారు. ప్రముఖ సంఘ సేవకురాలు సామాజికవేత్త లలిత కుమారి పుట్టినరోజు పురస్కరించుకొని మధుసూదన చారి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.%వవ% సందర్భంగా సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సమభాగం ఉన్న మహిళలను కేవలం ఓటును దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు నిస్వార్థంగా మహిళలను ప్రోత్సహించి రాజకీయాలలో ఉన్నత పదవులు పొంది మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు దీనికి స్వచ్ఛంద సేవా సంస్థలు సంఘ సేవకులు కూడా సహకరించి ప్రోత్సహించాలని తెలిపారు అప్పుడే మహిళలు సుఖశాంతులతో జీవించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు

# 19 నుంచి కేరళలో మూడు రోజులు సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాలు

## వెంకటయోగి రఘురామ్




**ప్రజబలం హైదరాబాద్** సీనియర్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ నుంచి మూడు రోజుల పాటు కేరళలోని త్రివేంద్రంలో సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాలు జరుగుతాయని ఈనెల 19న త్రివేంద్రం ప్రెస్ క్లబ్ లో ప్రారంభమయ్యే ఈ సమావేశాలు 21వ తేదీ సాయంత్రం ముగుస్తాయని, ఈ సమావేశాలను కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రారంభిస్తారని వారు తెలిపారు. ఈ సమావేశాల్లో భాగంగా 19వ తేదీన త్రివేంద్రం ప్రెస్ క్లబ్ లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల సంఘీభావ సమావేశం, అంతర్జాతీయ ఫోటో ప్రదర్శన, 20, 21 తేదీలలో ప్రతినిధుల సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలకు చెందిన 250 మంది సీనియర్ జర్నలిస్టులు ప్రతినిధులుగా సమావేశాలకు హాజరవుతారని, తెలంగాణ రాష్ట్రం నుంచి తమతో పాటు తెలంగాణ నుండి 20 మంది సీనియర్ జర్నలిస్టులు ప్రతినిధులుగా పాల్గొంటారని వారు తెలిపారు.

ఈ సమావేశాల్లో పలు రాష్ట్ర ల సీనియర్ జర్నలిస్ట్ లు ప్రతినిధులుగా పాల్గొంటారని సీనియర్ జర్నలిస్ట్ అనందరఘురామ్ లు వివరించారు. ప్రత్యేక అతిథులుగా ఆ రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఆ రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్, ఎంపీలు, ప్రతిపక్ష నేతలు హాజరవుతారని అన్నారు. రెండు రోజుల ప్రతినిధుల సమావేశాల్లో జర్నలిస్టుల జాతీయ పెన్షన్ పథకం, ఆరోగ్య సంరక్షణ, భీమా రక్షణ, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, రైల్వే రాయితీ పాసుల పునరుద్ధరణ తదితర అంశాలపై చర్చించి పలు తీర్మాణాలతో కూడిన జాతీయ కార్యాచరణను రూపొందిస్తారని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో సీనియర్ జర్నలిస్టుల సంఘాన్ని ఏర్పాటు చేసి, అన్ని రాష్ట్రాల భాగస్వామ్యంతో జాతీయ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.

# కాల్వ గండికి వెంటనే మరమ్మతులు చేపట్టండి

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 18 ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** సింగూరు ప్రాజెక్టు ప్రధాన కాలువ గండికి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు, ఇటీవల కురిసిన వర్షాలకు సింగూర్ ప్రాజెక్టుకు భారీగ వరద వచ్చి చేరుతుంది, కాగా శనివారం కురిసిన భారీ వర్షానికి వరద తాకిడి ఎక్కువగా ఉండటం వల్ల, సింగూరు ప్రధాన కాలువకు గండి పడింది, పుల్కల్ మండలం ఇసుజిపేట గ్రామం వద్ద ఈ సంఘటన చోటు చేసుకున్నది, విషయం తెలుసుకున్న మంత్రి స్వయంగా సంఘటన స్థలాన్ని ఆదివారం సందర్శించారు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి, పరిస్థితిని పరిశీలించారు, భారీ వర్షానికి దారి మొత్తం బురదమయం కావడంతో తన కాన్వాయిని రోడ్డు మీదనే వదిలేసి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, ట్రాక్టర్ పై రెండు కిలోమీటర్లు ప్రయాణించి, గండి పడిన స్థలాన్ని పరిశీలించారు, ప్రధాన కాలువకు పడిన గండిని వెంటనే మరమ్మతులు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే పనులు ప్రారంభించాలని,





ఇరిగేషన్ అధికారులకు మంత్రి ఆదేశించారు, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, ఇరిగేషన్, రెవెన్యూ,శాఖలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ఆయన ఈ సందర్భంగా సూచించారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు, డ్యామ్ సురక్షితపై ప్రత్యామ్నాయ మార్గాలను, కలెక్టర్ ప్రావీణ్యతతో పాటు నీటిపారుదల శాఖ (ఎస్ఈ ) పోచమల్లు, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు....

# అందోల్ నియోజక వర్గం అభివృద్ధి పనుల పై జిల్లా అధికారులతో సమీక్ష

## నిర్వహించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 18 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, సంగారెడ్డి లోని తన నీవాసంలో, అందోల్ నియోజక వర్గంలోని,అన్ని మండలాలలో, పంచాయతి రాజ్ శాఖ ఆధ్వర్యంలో, చేపడుతున్న నూతన రోడ్ల నిర్మాణం,మరమ్మత్తులు, ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు,పునర్ నిర్మాణ పనులపై పంచాయితి రాజ్ శాఖ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ సమీక్షలో అందోల్ నియోజక వర్గంలో పంచాయతి రాజ్ శాఖ ఆధ్వర్యంలో, సుమారు 44,కోట్ల రూపాయలతో చేపట్టుతున్న, రోడ్ల అభివృధి పనులు,నూతన రోడ్ల నిర్మాణం,మరమ్మత్తులు,సీసీ రోడ్ల నిర్మాణం, హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనులు, గ్రామపంచాయతి భవనాల నిర్మాణం, అంగన్వాడీ భవనాల నిర్మాణం, మరమ్మత్తులు, గ్రామీణ ఉపాధి పథకంలో చేపట్టుతున్న పనులు, ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు, పునర్ నిర్మాణ పనులను యుద్ధ ప్రతిపాదికపై పూర్తి చేయాలని, మంత్రి దామోదర్ రాజనర్సింహా, పంచాయతి రాజ్ శాఖ, అధికారులను ఆదేశించారు, ఈ సమీక్షలో పంచాయితి రాజ్ శాఖ( యస్ ఈ )జగదీ శ్వర్,( ఈఈ )అంజయ్య, (డిఈఈ )లు( ఏఈఈ )లు పాల్గొన్నారు.



# మర్పల్లి ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ రావుఫ్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 18( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా:మర్పల్లి మండలం లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, ప్రజలకు మరుపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రావుఫ్ జాగ్రత్త సూచనలు. తెలిపారుఅత్యవసరమైన సందర్భం లో తప్ప, దయచేసి ప్రయాణాలు చేయకుండా ఉండండి.వర్షం వల్ల నీరు నిలిచిపోయిన రహదారులు, లోతట్టు ప్రాంతాలు వైపు వెళ్లకుండా జాగ్రత్తపడండి.

వాహనదారులు నెమ్మదిగా నడపాలి, రహదారులపై సురక్షిత దూరం పాటించాలి.పిల్లలను నీరు నిల్వైన ప్రదేశాలు, చెరువులు, వాగులు దగ్గర ఆడనివ్వవద్దు.

పిల్లలు, పెద్దలు ఎవరూ కూడా వరద వచ్చే చోట్లకి, నీరు నిండి ఉన్న గుంటలు, వాగులు దగ్గరకి పోకూడదు.విద్యుత్ స్తంభాలను తాకడం గాని లేదా తీగలు కింద పడితే దరిదాపుల్లోకి వెళ్లవద్దు, వెంటనే గ్రామ పెద్దలకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వండి.

శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండ రాదుఎవరైనా చిక్కుకుపోయి ఉంటే వెంటనే పోలీసులకు సమాచారమివ్వండి.

చెరువులు, వాగులు, నదుల దరిదాపుల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండి, అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు తరలండి.

అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 100 లేదా 8712670038 కి సంప్రదించగలరని తెలిపారు

# ఉత్తమ ప్రిన్సిపాల్ శరత్ కుమార్ కు ఘన సన్మానం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** స్వాతంత్ర దినోత్సవం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్ గా ప్రశంస పత్రం అందుకున్న వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శరత్ కుమార్ ను సోమవారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. విద్యార్థిని, విద్యార్థులతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రిన్సిపల్ శరత్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ శరత్ కుమార్ విద్యార్థిని విద్యార్థులకు మరిన్ని ఉత్తమమైన సేవలు అందించి విద్యార్థుల భావి జీవితాలను మెరుగుపరచాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు శేఖర్, అంజయ్య, దేవయ్య, రవీందర్, మహేందర్, జై భారత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గోపి, సంతోష్, అశోక్, వెంకటేశ్వర్లు, నరసింహమూర్తి మహిళా అధ్యాపకులు స్వప్న, అరుణ, లతా, మంగ, జ్యోతి మరియు కళాశాల సిబ్బంది శ్రీధర్, రాజు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కొంశేట్ పల్లి గ్రామంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 18( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / కొంషేటు పల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతిసందర్భంగా గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు జయంతి వేడుకల్లో పాల్గొని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూజా కార్యక్రమాలు చేసి పూలమాల సమర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ ప్రశాంత్, నాయబ్ గౌడ్, వీరేశం గౌడ్, గొల్ల నర్సింహులు, రజక శ్రీనివాస్, రజక మహిపాల్,

నాగేంద్రి, శబిర్ మియా,షరీఫ్, మన్నే పండు , మధుగౌడ్ , రమేష్ గౌడ్ రవి గౌడ్, దుర్గేష్ గౌడ్ ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ గౌడ సంఘం నాయకులు గ్రామ యువకులు పెద్దలు అందరూ కార్యక్రమంలోపాల్గొన్నారు

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుక

## వికారాబాద్ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తుల్జారామ్ గౌడ్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 18( ప్రజాబలం)వికారాబాద్ జిల్లా** :మర్పల్లి /మండల పరిదిలోని కోటమర్పల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వెడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తుల్జరాంగౌడ్, మర్పల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయాబ్ గౌడ్ రఘుపతి రెడ్డి,క్రిష్ణ గౌడ్, నర్సింలు గౌడ్,కోటమర్పల్లి.రమేష్ గౌడ్,తైసిన్,వీరేషంగౌడ్ జిలాని,నర్సింలు యాదవ్, అంజి రెడ్డి,సంజీవులు, పోచారం. రాజు, గంగి. ప్రభు తదితరులు జయంతి కార్యక్రమంలోపాల్గొన్నారు

## ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించాలి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 18:** ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజాల సమర్పించిన ఆర్జీలపై సత్వరమే స్పందించాలి జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి ప్రజాల సమస్యలతో సమర్పించిన అర్జీలపై అధికారులు సత్వరమే స్పందించి, వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె. ఎల్ .బి. హరిప్రియలతో కలసి కలెక్టర్ ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన ఆర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని , దరఖాస్తుల పై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు సమర్పించారు.

ప్రజలకు ప్రజావాణి నిర్వహణపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారులపై ఉందని ఆయన తెలిపారు. స్వీకరించిన ఆర్జీలకూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, త్వరగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు.

అదేవిధంగా జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తుల పై అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని ఆయన సూచించారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈరోజు ప్రజావాణిలో 65 ఆర్జీలు వచ్చాయని, అందులో ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా, పౌరసరఫరాల శాఖ, ఇతర శాఖలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల సంక్షేమం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 :** బహుజనుల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...బహుజనుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు, పీడితులు ఏకమై ఎదురు తిరిగితే రాజ్యాధికారం సాధించవచ్చని ప్రజలను చైతన్య పరచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. కుల, మత, వర్ణ విభేదాలు లేని సమాజం కోసం పోరాడేందుకు సొంత సైన్యాన్ని సిద్ధం చేసుకుని బహుజన రాజ్య స్థాపన చేశాడని తెలిపారు. సామాజిక న్యాయం కోసం, దోపిడీ వ్యవస్థ నిర్మూలన కోసం, మొగలాయిలను ఎదిరించి బహుజన ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. మహానుభావులను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.భావితరాలకు తెలిసే విధంగా మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,వెనుకబడిన తరగతులు,గౌడ సంఘాల ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ సోమవారం సందర్భంగా భక్తుల సౌకర్యాలపై ఈవో రాధాబాయి సమీక్ష.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని ప్రసిద్ధ దేవాలయం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రాధాబాయి క్షేత్రస్థాయిలో స్వయంగా వివిధ ఏర్పాట్లను సమీక్షించారు.

ఆలయ పరిధిలోని కోడెల క్యూ లైన్లు, ధర్మగుండం, ఓపెన్ స్లాబ్ వంటి ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తులకు సౌకర్యంగా ఏర్పాట్లు ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఆమె తెలిపారు.

# ఎస్ఆర్ నగర్. అమీర్పేట్ సనత్ నగర్ లో అక్రమ నిర్మాణాలుబీ అధికారులు ఉన్నట్లా లేనట్లా?

### జీహెచ్ఎంసీ పరిధిలో చర్యలు శూన్యం













**అమీర్పేట్ (ప్రజాబలం ప్రతినిధి ,) ఆగస్టు 18** అమీర్పేట్ సర్కిల్ 17 పరిధిలోని ఎస్ఆర్ నగర్లో అక్రమ నిర్మాణాలు వేగంగా పెరుగుతున్నాయి. అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు, కట్టడాల విస్తరణ కొనసాగుతుండటంతో స్థానికులు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

స్థల కొరత, రహదారుల కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు, నీటి సరఫరా లోపాలు, అలాగే అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్లు, అగ్నిమాపక వాహనాల ప్రవేశానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

తాజాగా జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు దాడులు చేసి కొన్ని అక్రమ నిర్మాణాలను. నోటీసులు ఇచ్చి సిజింగ్ చేశారు కానీ సంజీవరెడ్డి నగర్ లో సెల్లార్ బిల్డింగ్ కడుతున్నారు ఎస్సార్ నగర్ కమిటీ హాల్ పక్కన , ఎస్సార్ నగర్ వాటర్ వర్క్స్ పక్కన బల్కంపేట్ బి కే గూడ పార్కు పక్కన ధరంకరం రోడ్డు పక్కన లింగయ్య నగర్ బల్కంపేట్ సనత్ నగర్ ఎస్ ఆర్ టి 1133 బాపునగర్ ఎస్ ఆర్ టి 179 ,ఇట్లా చెప్పుకుంటూ పోతే మరి ఎన్నో ముఖ్యంగా ఎస్ఆర్ నగర్ అమీర్పేట్ సనత్ నగర్ లోని ఐదంతస్తుల అనుమతి లేకుండా నిర్మించిన బిల్డింగ్లపై పై వెంటనే చర్యలు తీసుకోవాలి అయితే, కాలనీ వాసుల ఆరోపణల ప్రకారం కొంతమంది అధికారులు లంచాలు తీసుకొని కొన్ని నిర్మాణాలను కనీసం ఆపకుండా వదిలేస్తున్నారని వాదిస్తున్నారు. దీంతో అధికారుల పనితీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలి: జిల్లా కలెక్టర్లకు మంత్రి తుమ్మల సూచనలు




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 18:** రాష్ట్రంలో ప్రస్తుత యూరియా పరిస్థితులపై మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల్లో యూరియా సరఫరా పరిస్థితులను అధికారులు మంత్రికి తెలియజేయగా, రైతులు ఇబ్బందులు పడకుండా తీసుకోవాల్సిన చర్యలను దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎప్రిల్ లో 1.7, మే లో 1.6, జూన్ లో 1.7, జులైలో 1.6, ఆగస్టులో 1.7 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించి, ఎప్రిల్ లో 1.21, మేలో 0.88, జూన్ లో 0.98, జులై లో 1.43, ఆగస్టులో 0.82 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసిందని అన్నారు. కేటాయింపుల ప్రకారం రాష్ట్రానికి యూరియా ను సరఫరా చేయలేక పోవటం వలన ప్రస్తుతం రాష్ట్రంలో 2.98 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడటంతో రైతులకు పంటకు సరిపడా యూరియాను ఒకేసారి అందించలేకపోతున్నాము. ప్రస్తుతం ఉన్న లోటును దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్లకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత నిల్వలపై పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని, హోల్ సేల్, రిటైల్ డీలర్లు, సహకార సంఘాల గోదాములలో రోజువారి యూరియా స్టాక్ ను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ నుండి వచ్చే రేక్స్ వివరాలను జిల్లా స్థాయిలో సమన్వయం చేసుకొని మండలాల వారీగా అవసరానికి అనుగుణంగా కేటాయింపు చేయాలని కలెక్టర్లకు సూచించారు. యూరియా సరఫరాలో చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, పెద్ద రైతుల అవసరాలకు విడతల వారిగా సరఫరా చేసే అవకాశాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైతే పట్టాదారు పాసుపుస్తకాలు అనుసంధాన చేయాలన్నారు. రైతులకు టోకెన్లు జారీ చేసి ఎలాంటి గందరగోళం లేకుండా యూరియా సరఫరా చేయాలని, యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించకుండా, అన్ని శాఖల అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పరిచి అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, రాష్ట్రాల మధ్య అక్రమ రవాణా అడ్డుకునేలా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రిగారు అన్నారు. అధిక ధరలకు విక్రయించే లేదా ఇతర ఉత్పత్తులతో కట్టిపెట్టే ప్రైవేట్ డీలర్లపై ప్రత్యేక దృష్టి పెట్టి, అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక అవసరాలకు సబ్సిడీ యూరియా మళ్లించే అవకాశమున్న యూనిట్లపై తనిఖీలు చేసి, వారి ఉత్పత్తి గణాంకాలు, బిల్లులు సరిపోల్చి, ఏమైనా పెద్ద వ్యత్యాసం ఉంటే డీలర్ మరియు యూనిట్‌పై కేసులు నమోదు చేయాలపి అన్నారు. యూరియా వినియోగాన్ని సమీక్షించేందుకు ప్రతి నెల %ుశీజూ% 20 కొనుగోలుదారులు, తరచుగా కొనేవారు, అధికంగా అమ్మిన రిటైలర్ల వివరాలను (%సవ్‌టవతీ.అఱఎ.ఱఅ%) వెబ్‌సైట్‌లో తనిఖీ చేయాలని, రైతులకు యూరియాను మితంగా ఉపయోగించాలనీ, నానో యూరియా, %ణాూ, మీూా%, కాంప్లెక్స్ ఫెర్టిలైజర్స్, బయో-ఫెర్టిలైజర్స్ వంటివి వినియోగించమని ప్రోత్సహించేలా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. స్థానిక మీడియా ద్వారా ప్రకటనలు విడుదల చేసి, రైతులకు ప్రభుత్వం సమయానికి సరఫరా చేస్తున్నదని నమ్మకం కల్పించాలని అన్నారు. ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, మండలాల వారీగా కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించి, వ్యవసాయశాఖ, పోలీస్, సహకార సంస్థలతో సమన్వయం చేసి పారదర్శకంగా పంపిణీ జరిగేలా చూడాలని అన్నారు. యూరియా సరఫరా సాధారణ స్థితికి చేరేవరకు కఠినంగా పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వినాయక చవితి, నిమజ్జన ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ సూచనలు



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 18:** వినాయక చవితి మరియు వినాయక నిమజ్జనం పండుగలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రజలు పండుగ సంబురాలను జరుపుకునేలా అన్ని శాఖల విభాగాల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్లు హెమంత్, అపూర్వ్, అడిషనల్ డిసిపిలు మేడ్చల్ పురుషోత్తం, బాలానగర్ సుదర్శన్, స్పెషల్ బ్రాంచ్ రెహమాన్, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ లతో కలిసి జిల్లా కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 17 చెరువులలో వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవటంతో పాటు నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సైతం సిద్ధం చేసుకొని అందుకు అవసరమైన రూట్లలో రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారులు సర్టిఫై చేయాలని ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత ఉండేలా ఏర్పాట్లు చూడాలని కలెక్టర్ తెలిపారు. నిమజ్జన ప్రదేశాలలో గతంలో కంటే అధిక సంఖ్యలో గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని జిల్లా మత్స్య శాఖ అధికారికి అదనపు కలెక్టర్ సూచించారు. గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకొని తాగునీరు, విద్యుత్తు, పారిశుద్ధ్యం, మెడికల్, లైటింగ్ వంటి సౌకర్యాలు ఉండేలా చూడాలని తెలిపారు. గణేష్ నవరాత్రులు ముగించి నిమజ్జనం చేసే సందర్భంలో అగ్ని మాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా అందుబాటులో ఉండాలని కలెక్టరు స్పష్టం చేశారు. వినాయక నిమజ్జన స్థలాల వద్ద భారీ క్రేన్లు ఏర్పాటు చేయాలని నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్తు శాఖ అధికారులు ఇప్పటి నుంచే అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ప్రతి నిమజ్జన స్థలం వద్ద అదనపు ట్రాన్స్ఫార్మర్లు, పవర్ జేనరేటర్లను ముందు జాగ్రత్తగా అందుబాటులో ఉంచడంతో పాటు వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకొవాలని, ముఖ్యంగా భారీ విగ్రహాల రాకపోకలలో కరెంట్ వైర్లు తగలకుండా అవసరమైన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. దీంతో పాటు నిమజ్జనం చేసే ప్రదేశాలలో అవసరం మేరకు వైద్య శిబిరాలను, ఫస్ట్ ఎయిడ్ కిట్లతో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా జిల్లా వైద్యాధికారి చర్యలు తీసుకోవాలనికలెక్టర్ సూచించారు. అలాగే జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో శానిటేషన్కు సంబంధించి చూడాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జన ఉత్సవాలకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా ఇప్పటి నుంచే అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పకుండా వారి వారి పరిధిలోని చెరువులను క్షేత్రస్థాయి తనిఖీ చేయాలని, చెరువులలోని వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. దీంతో పాటు ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పోలీసులు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సమావేశంలో తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు, తహాశీల్దార్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంట సాగుకు అవసరమైన యూరియాను ప్రణాళికబద్ధంగా రైతులకు అందించాలి రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళిశాఖమంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి 18 :** రాష్ట్రంలో పంట సాగుకు అవసరమైన యూరియా ప్రక్కదారి పట్టకుండా ప్రణాళికబద్ధంగా రైతులకు అందించాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార,చేనేత,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్రావు,ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,పోలీస్, వ్యవసాయ,సహకార,మార్కెటింగ్ శాఖల అధికారులతో యూరియా నిల్వలు,సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార,చేనేత, జౌళి శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత నిస్తూ రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని,ఈ క్రమంలో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న యూరియాను వ్యవసాయ సాగుకు అవసరం మేరకు ప్రణాళికబద్దంగా రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం జూలై,ఆగస్టు మాసాలలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున యూరియా వాడకం పెరిగిందని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిల్వలు ఈ నెల ఆఖరు వరకు అవసరం మేరకు పొదుపుగా రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు తమ జిల్లాలోని ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను తనిఖీలు చేసి, ప్రతి రోజు స్టాకు వివరాలను సమర్పించాలని,యూరియా ప్రక్క దారి పట్టకుండా జిల్లాలో టాస్క్ ఫోర్స్ కమిటీలను నియమించి అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డీలర్ల షాపులలో నిల్వలు,ధరల వివరాలు ప్రదర్శించాలని, కొనుగోలు చేసిన రైతులకు సంబంధిత రశీదు తప్పకుండా జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2 వేల 692 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం కంటే ఈసారి 500 మెట్రిక్ టన్నుల యూరియా అధికంగా రైతులకు అందించడం జరిగిందని తెలిపారు. యూరియా అయిపోతుందనే అవాస్తవ సమాచారంతో జిల్లాలోని కోటపల్లి, చెన్నూర్ ప్రాంతాలలో నెలకొన్న పరిస్థితిని ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షించడం జరుగుతుందని, అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

జిల్లాలో వ్యవసాయ,రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో టాస్క్ఫోర్స్ టీమ్ను ఏర్పాటు చేసి, సరిహద్దుల వద్ద చెకోపోస్టులు ఏర్పాటు చేసి యూరియా అక్రమ రవాణా జరుగకుండా విస్తృత తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు.అనంతరం జిల్లా వ్యవసాయ,సహకార శాఖ,ఇతర అధికారులతో మాట్లాడుతూ... జిల్లాలోని రైతులు,సాగు అవుతున్న భూమి విస్తీర్ణం,పంట సాగు రకం పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని అధికారులను



ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు, జిల్లా సహకార అధికారి రవీందర్రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 18** జమ్మికుంట పట్టణంలోని హుజురాబాద్ రోడ్డులో గల మడిపల్లి కూడలి వద్ద ఏర్పాటుచేసిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను గౌడ జనహకుల పోరాట సమితి (మోకు దెబ్బ)జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపురి రాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జమ్మికుంట పట్టణ సిఐ సుదగాని రామకృష్ణ గౌడ్ డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి మాజీ కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య దేశిని సదానందం శ్రీపతి నరేష్ గౌడ్ పొనగంటి సారంగం బొంగోని వీరన్న పూదరి రేణుక శివకుమార్ సుంకరి రమేష్ పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం కోసం మూడున్నర శతాబ్దాల క్రితమే సబ్బండ వర్గాలను ఏకం చేసి మొగలాయిలను గడగడలాడించిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కిలాసాపూర్ కోటను నిర్మించి మొగల్లపై పోరాటం చేసి విజయం సాధించి గోల్కొండ కోటను బహుజన చక్రవర్తి గడీలను బద్దలు కొట్టి పెత్తందారును పరిగెందించిన ధీరుడు మొగల్ రాజుల గుండెల్లో నిద్రించిన యోధుడు సంఘటిత శక్తితో గోల్కొండ కోటను జయించి హిందూ పరిరక్షణకై తెలంగాణ శివాజీ అయిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు గౌడ జాతి ఉనికిని చాటుకునేలా పాపన్న గౌడ్ ఆశయాల సాధనకై కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గౌడ జనహక్కుల పోరాట సమితి మూకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఆరేళ్ల మల్ల గౌడ్ శ్రీపతి కృష్ణ గౌడ్ ముక్కెర విజయ్ గౌడ్ నాగపురి ప్రభాకర్ గౌడ్ నాగపురి రమేష్ గౌడ్ కొమురయ్య గౌడ్ మరియు అధిక సంఖ్యలో గౌడ కులస్తులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు ఆగస్టు 18 :**ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.నస్పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సుందిళ్ల నరేందర్,సుందిళ్ల రాజమ్మ,సుందిళ్ల సులోచన లు తమ కుటుంబ పెద్ద పేరిట నస్పూర్ శివారులో గల భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం పెద్దనపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతానికి చెందిన సఫియా, అబ్దుల్ బి తాము ప్రభుత్వ జి.ఓ.59 ప్రకారం తమ భూమి క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకుని,ప్రభుత్వ రుసుము చెల్లించామని,పట్టా మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి, సుబ్బారావు పల్లి గ్రామానికి చెందిన హనుమాండ్లు తమ కుటుంబం గత 50 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిలో తాను 25 సంవత్సరాల క్రితం టేకు చెట్లు నాటి సంరక్షించానని, వాటిని తొలగించి వ్యవసాయ సాగు చేసుకునేందుకు అనుమతులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ మాజీ సర్పంచ్ మంద అనిత తన దరఖాస్తులో తమ గ్రామంలోని ఎర్రకుంట చెరువు పై ఆధారపడి రైతులు,మత్స్యకారులు జీవించేవారని,కొంతమంది రియల్ ఎస్టేట్ వారు అక్రమంగా చెరువుకి గండి కొట్టి భూముల ఆక్రమణకు పాల్పడడంతో ఎంతో నష్టం జరుగుతుందని,ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి చెరువు పునరుద్ధరించి రైతులను, మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు.ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం డోంగర్ గావ్ గ్రామానికి చెందిన వైశాలి తన కుమారుడు ఇచ్చోడలోని గురుకుల బాలుర పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడని,తనని జిల్లాలోని కాసిపేట/ఇతర గురుకులాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టడానికి చెందిన దూట లక్ష్మణ్ తాను గతంలో కొనుగోలు చేసిన భూమికి భూ భారతి చట్టం ప్రకారం పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ సొసైటీలో రైతుల అందరికీ యూరియా వస్తుంది.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ ఒక ప్రకటనలలో మాట్లాడుతూ వేములవాడ సొసైటీ పరిధిలో ఇప్పటివరకు 580 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని, ఇంకా 450 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉన్నదని, కావున వేములవాడ మండల రైతులు ఎవరు కూడా ఆందోళన చెందకుండా ఉండాలని, యూరియా వచ్చిన వెంటనే రైతులందరికీ వచ్చే విధంగా వరుస క్రమంలో సరఫరా చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈఓ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# మంచిర్యాలలో భారీ వర్షం

మంచిర్యాల జిల్లా లో సోమవారం తెల్లవారుజామున నుండి భారీ వర్షం కురిసింది. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా జనజీవనం అస్తవ్యస్తం అయింది. చెరువులు, వాగుల్లో భారీగా వరద నీరు చేరుతోంది. జిల్లా కేంద్రంలోని హమలివాడ, సుర్యనగర్, తిలక్ నగర్ లో పలు ప్రాంతలు చెరువులను తలపిస్తున్నాయి. రాళ్లవాగు ఉదృతంగా ప్రవహిస్తున్నది. బైపాస్ రోడ్డు నుంచి రంగంపేట కు మధ్య కాజ్ వే పై నుంచి వరద ప్రవహిస్తున్నది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రత్యామ్నాయ మార్గాల ద్వార ప్రజలు గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. భారి వర్షం కారణంగా కొన్ని విద్య సంస్థలు సెలవు ప్రకటించాయి.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com